TIMES OF VARTHA (17-10-2025)1_times of varha main (13-2).qxd 10/17/2025 6:05 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ శుక్రవారం, 17 - అక్టోబర్ 2025 సంపుటి : 16 సంచిక : 78 పేజీలు 08 వెల : 6/-


# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో పోటీకి ఇద్దరు కంటే ఎక్కువ సంతానమున్నవారు అనర్హులన్న నిబంధనను ఎత్తివేసింది. గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరిగింది. గురువారం సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో ప్రారంభమైన సమావేశం.. నాలుగు గంటలకుపైగా కొనసాగింది. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి రెవెన్యూ, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ వివరాలను విలేకరులకు వెల్లడించారు. "ప్రస్తుతం ఇద్దరికి మించి పిల్లలున్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధన ఉంది. దీనిని మంత్రి వాకిటి శ్రీహరి మంత్రివర్గ భేటీలో ప్రస్తావించారు. ఈ అంశంపై మంత్రివర్గం పునరాలోచన చేసింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో ఈ గరిష్ఠ పిల్లల నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పైగా పలు వర్గాల నుంచి సీఎం, మంత్రులకు విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో, ఈ నిబంధనను ఎత్తివేయాలని క్యాబినెట్ నిర్ణయించింది" అని వివరించారు. రాష్ట్రంలో ఈ వానాకాలపు సీజన్‌కు సంబంధించి 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని సేకరించడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. రైతును రాజును చేయాలన్న ఉద్దేశంతో, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని నిర్ణయించామన్నారు. "ఈ వానాకాలంలో మొత్తం 1.48 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుంది. దేశంలోనే ఇది రికార్డు స్థాయి ఉత్పత్తి. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌర సరఫరాల విభాగం అంచనా వేసింది. ఇందులో 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. మరో 15 లక్షల మెట్రిక్ టన్నులను కూడా సేకరించాలంటూ కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది" అని వివరించారు.

## టైమ్స్ ఆఫ్ వార్తకు భారీ స్పందన



- భువనగిరి పట్టణం.. కబ్జాల నగరం.. డబ్బు కొట్టు.. బిల్డింగ్ పర్మిషన్ పట్టు.. అనే శీర్షికకు స్పందనశ్రీ మున్సిపల్ అనుమతులతో నిర్మించిన సెల్లార్‌లు కేవలం పార్కింగ్ కోసమే వాడాలి?
- చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా అండర్ గ్రౌండ్ సెల్లార్లల నిర్మాణం చేపట్టితే కఠిన చర్యలు తప్పవు?
- అదనపు కలెక్టర్ మున్సిపాలిటీ చేపట్టిన అత్యవసర సమావేశం, అక్రమార్కులకు చేసిన హెచ్చరికలపై పట్టణ ప్రజల భారీ స్పందన
- యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అధినేత కలెక్టర్ భాస్కరరావు హెచ్చరిక

9లో..

# వికసిత్ ఏపీతోనే వికసిత్ భారత్

**రాయలసీమలో తొలి పర్యటనలో ప్రధాని సందేశం.. 13,000 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లేకుండా భారత్ అభివృద్ధి సాధ్యం కాదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. "'ఢిల్లీ-అమరావతి' కలసి పరిగెడితేనే దేశ ప్రగతి వేగం రెట్టింపు అవుతుంది" అన్నారు. రాయలసీమలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ, ఏపీపై ప్రశంసల వర్షం కురిపించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమర్థ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

### 13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం


రాష్ట్ర పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించుకుని, అనంతరం కర్నూలుకు చేరుకున్నారు.నన్నూరు సమీపంలోని సభా వేదిక నుంచి రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్, రైల్వే, గ్యాస్ పైప్‌లైన్‌లు, రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. 'రాయలసీమ ప్రగతే ఏపీ పురోగతికి దారి. ఈ ప్రాంతం అభివృద్ధి చెందితేనే వికసిత్ భారత్ సాధ్యం" అని మోదీ అన్నారు. "గత 16 నెలలుగా డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో ఏపీ పరుగులు తీస్తోంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల నేతృత్వానికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తోంది. ఏపీ ఆత్మగౌరవానికి, విజ్ఞానానికి నిలయం" అని ప్రధాని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ "కర్నూలులో ప్రారంభమైన విద్యుత్, రైల్వే ప్రాజెక్టులు వేలాది ఉద్యోగాలు సృష్టిస్తాయి. శ్రీకాకుళం-ఒడిశా గ్యాస్ పైప్‌లైన్, చిత్తూరు ఎల్‌పీజీ ప్లాంట్, విశాఖ రోడ్ కనెక్టివిటీ దేశ ఇంధన భద్రతకు బలాన్నిస్తాయి" అన్నారు. కర్నూలును డ్రోన్ పరిశ్రమకు హబ్‌గా తీర్చిదిద్దాలన్న సీఎం చంద్రబాబు ఆలోచనను ప్రధాని మోదీ ప్రశంసించారు. "భారత రక్షణ రంగం బలానికి డ్రోన్ టెక్నాలజీ నిదర్శనం. కర్నూలు రాబోయే రోజుల్లో దేశ డ్రోన్ శక్తికి కేంద్రంగా నిలుస్తుంది" అన్నారు. "ప్రజా ప్రయోజనాలే మా పాలనకు కేంద్రబిందువు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలపై ధరల భారం తగ్గింది. లోకల్ ఉత్పత్తులను ప్రోత్సహించాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రధాని ప్రసంగంలో రాయలసీమ మహానుభావులు, పుణ్యక్షేత్రాలను స్మరించారు. "శ్రీశైలం ఆశీర్వాదంతో రాయలసీమ అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశిస్తోంది" అన్నారు.



కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి నుంచి సభా ప్రాంగణం వరకూ జనం వెల్లువలా తరలివచ్చారు. హెలికాప్టర్‌లో శ్రీశైలం నుంచి వచ్చిన మోదీ, చంద్రబాబు, పవన్‌లు రోడ్ షోలో పాల్గొన్నారు. మోదీ ప్రసంగం సుమారు 33 నిమిషాల పాటు సాగింది. జీఎస్టీ సంస్కరణలు, ఏపీ ప్రాజెక్టులు, గూగుల్ ఏఐ హబ్ వివరాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

# 50శాతంతోనే ఎన్నికలకు వెళ్లండి

- తెలంగాణ సర్కార్‌కు సుప్రీంకోర్టు ఆదేశం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్ డిస్మిస్
- ఈ అంశం హైకోర్టులో ఉన్నందున విచారణకు నిరాకరణ
- మెరిట్స్ ప్రకారమే విచారణ చేపట్టాలని హైకోర్టుకు సూచన



**న్యూఢిల్లీ :**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన లిలిజీవో%-%9లిలికు సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. హైకోర్టు స్టేను ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఈ అంశం ఇప్పటికే హైకోర్టులో పెండింగ్‌లో ఉందని పేర్కొన్న సుప్రీంకోర్టు, అక్కడే మెరిట్ ఆధారంగా విచారణ జరపాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా వెళ్లవచ్చని సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 తీసుకువచ్చింది. దీన్ని మాధవరెడ్డి తదితరులు హైకోర్టులో సవాల్ చేయడంతో కోర్టు ఈనెల 9న లిలిస్టే విధించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం లిలిసుప్రీంకోర్టు తలుపు తట్టింది.జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. రాష్ట్ర తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదిస్తూ 'రిజర్వేషన్లు నిర్ణయించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది. అసెంబ్లీలో అన్ని పార్టీలూ ఏకగ్రీవంగా బీసీ బిల్లుకు ఆమోదం తెలిపాయి. శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించి డేటా ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించాం" అని తెలిపారు. ఇందిరా సాహ్నీ తీర్పు ప్రకారం ట్రిపుల్ టెస్ట్ కండిషన్‌ను రాష్ట్రం పాటించిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీల లెక్కలు తీసి, ఎంపిరికల్ డేటా ఆధారంగా నిర్ణయం తీసుకున్నాం. గవర్నర్ బిల్లు ఆమోదించకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చింది" అని సింఘ్వీ వివరించారు. రిజర్వేషన్లు 42 శాతం పెంచిన రోజునే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడమేంటి?" నికి సింఘ్వీ సమాధానం'వర్నర్ ఆమోదం లేకపోయినా గవాయి కేసు మార్గదర్శకాల ప్రకారం జీవో-9 జారీ చేశాం శాస్త్రీయంగా ముందుకెళ్లాం" అని చెప్పారు. 'హైకోర్టు ఈ అంశాన్ని మెరిట్ ఆధారంగా విచారణ జరపాలి. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలంటే పాత రిజర్వేషన్ల ప్రకారమే వెళ్లవచ్చు."



## రేవంత్ పాలనలో పెరిగిన వలసలు

**మాజీ మంత్రి తన్నీరు హరీషరావు**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రేవంత్‌రెడ్డి 22నెలల పాలనలో అనూహ్యంగా వలసలు పెరిగాయని మాజీ మంత్రి తన్నీరు హరీషరావు ఆరోపించారు. గల్ఫ్‌లోని జోర్డాన్‌లో చిక్కుకుని స్వగ్రామాలకు తిరిగిరాలేక ఆవేదన చెందుతున్న 12మంది తెలంగాణ కార్మికులకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ద్వారా ప్రయత్నించి కార్మికులను రాష్ట్రానికి తీసుకువస్తున్నట్లు చెప్పారు. జోర్డాన్ బాధిత కార్మికుల ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా వారికోసం జరిపే చెల్లింపులతోపాటు స్వదేశానికి వచ్చేందుకయ్యే విమానటికెట్ల ఖర్చును కూడా తామే భరిస్తున్నట్లు హరీశ్‌రావు చెప్పారు. వారం రోజుల్లో నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, జగిత్యాల, సిద్దిపేటకు చెందిన 12మంది గల్ఫ్ కార్మికులు తెలంగాణకు చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్నివర్గాల ప్రజలను మోసం చేసినట్లుగానే, గల్ఫ్ కార్మికులను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని, అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పిన గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల సంక్షేమబోర్డుపై ఇప్పటికీ అతీగతీలేదని ఆరోపించారు.

## లక్కిరెడ్డి రామిరెడ్డికి నివాళులర్పించిన కూరపాటి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలపరిధిలోనికోమట్లగూడెం గ్రామానికి చెందినలక్కిరెడ్డి రామిరెడ్డిమరణించినారు. వారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అవులూరి వెంకట్రామిరెడ్డి, చింతకాని సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ెండ్డి, మాజీసర్పంచ్ లకిరెడ్డి బాబు రెడ్డి,చింతకాని ఎస్సీ సెల్ మండల కార్యదర్శి తడికమళ్ళ రమేష్ ,బీసీ సెల్ నాయకులు శ్రీనివాసరావు, సిపిఐ గ్రామశాఖ వేమిరెడ్డిసీతారెడ్డి, కొరివి జీవరత్నం, ఏర్పుల శ్రీనివాసరావు, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడికమళ్ళ మహేష్, నాగిలి గొండ కాంగ్రెస్ పార్టీ ఏపూరి సత్యం,బత్తులభాస్కర్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచలో గ్రామ సభ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామ పంచాయతీ నందు గురువారం నాడు ప్రత్యేకాధికారి విజయరాజు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది... ఈ గ్రామ సభ నందు మంచి నీటి వసతి,విద్యుత్ సమస్యలు, పారిశుధ్యం,గ్రామంలో హెల్త్ డిపార్ట్మెంట్ మరియు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవల గురించి,గ్రామ పంచాయతీ ఆదాయ,వ్యయాల గురించి,ఇంటి పన్నులు,వృత్తి,వ్యాపార లైసెన్సు ల యొక్క ఆవశ్యకత గురించి, బాల్య వివాహాలు,పిల్లల దత్తత, బాలికల సంరక్షణ,మరియు ఇతర పలు రకాల సమస్యల గురించి ఈ గ్రామ సభ నందు చర్చించడం జరిగింది. అనంతరం విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ (గ్రామ స్థాయి బాలల పరిరక్షణ) కమిటీని ఎంపిక చేయడం జరిగింది.. ఈ కమిటీకి ఛైర్మన్ గా జె.విజయరాజు (ప్రత్యేకాధికారి),కన్వీనర్ గా బుద్దే.చిరంజీవి



(కార్యదర్శి), సభ్యులుగాగ్రామ రెవెన్యూ అధికారిఉద్దండు సాహెబ్,చంద్రకళ (అంగన్వాడీ టీచర్)వాణిశ్రీ (ఎంపీపీస్ హెడ్ మాస్టర్), ఐశ్వర్య, వెంకటేష్, సుజాత, కొల్లి నాగేంద్ర,గురిజాలవిక్టోరియా, ఆలస్యంబసవయ్య, మండేపూడి మదన్(స్వచ్ఛంద సంస్థ – ఆకలి అందరిదీ గ్రూప్ మెంబర్), శ్రీనివాసరావు (గ్రామ పోలీసుఆఫీసర్),సయ్యద్గౌసుద్దీన్ లు ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి బుద్దే చిరంజీవి, హెడ్ మాస్టర్ వాణిశ్రీ, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య,సామినేనిఅప్పారావుకొండాగోపి, సుజాత, బాలల పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ లాల్ భీ,అంగన్వాడీ టీచర్స్ చంద్రకళ,సుజాత, ఆశా వర్కర్స్, కొల్లినాగేంద్ర,గొడ్డుగొర్లచిన్నకవిత,పెద్దకవిత,పడిశాలఉమ, మురికిపూడిసరస్వతి,గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయిన కొండలు, భహాటం ఫణిరాజు,కంభంపద్మ, మంద రాజ్కుమార్, బాషా సాహెబ్,తురకవెంకటేశ్వర్లు, పడిశాల గోపి, పడిశాల యశోద, ఓర్సుపుష్ప,ఫీల్డ్ అసిస్టెంట్ మురికి పూడి నాగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడల్లో రెండో రోజు హొరా హొరి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల స్థాయి పాఠశాల క్రీడలు రెండో రోజు బాలుర పోటీలు హొరా హొరి జరిగాయి. సేయింట్ థెరిసా పాఠశాల లలో జరిగిన ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా చింతకానీ మండల ఎంపీడీవో చించు శ్రీనివాసరావు విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చింతకాని ఎంఈఓ ఎస్ రామారావు పర్యవేక్షణలో క్రీడలు విజయవంతముగా ముగిశాయి. ఈ క్రీడలకు కన్వీనర్ గా స్టీఫెన్ బ్రదర్, ప్రిన్సిపల్ సంతోష్ తమ యొక్క సహాయ సహకారాలు అందించారు. మండలంలోని వివిధ పాఠశాల నుండి 350 మంది క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు.జెరిగిన క్రీడల్లో విజేతలలో బాలుర అండర్ 17 కబడ్డీలో కోదుమూరు, ప్రొద్దు టూరు, బాలుర అండర్ 14 కబడ్డీలో చింతకాని, నాగులవంచ, ఖోఖో అండర్ 17లో కోదమూరు, చ్చగూడెం,ఖో ఖో అండర్ 14లో కొదుమూరు, గ్లోబల్ హైస్కూల్, నాగుల వంచ, వాలీబాల్ అండర్17లోకోదుమూరు, గ్లోబల్ హై స్కూల్ ,అండర్ 14వాలీబాల్లో రామ కృష్ణా పురం,ప్రొద్దుటూరు. ఈయొక్కక్రీడల్లో మండల సెక్రెటరీ సిహెచ్, కృష్ణయ్య, సీనియర్పీడీలు పునాటి వెంకటేశ్వర్లు, జిసైదేశ్వరరావు,వికృష్ణారావు,జినాగేశ్వర్రావు, జివెంక టేశ్వర్లు, సుధాకర్, మండలంలోని వివిధ పీడీలు,పి ఈ టి ఈ క్రీడల నిర్వహణలో పాలు పంచుకున్నారు.



## కాంగ్రెస్ నాయకుల ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

శుక్రవారం 17-10-2025 న నాగులవంచ గ్రామం లోని మధ్యాహ్నం 01:00 వి వి సి ఫంక్షన్ హాల్ నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియామకం కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రజా అభిప్రాయ సేకరణ కార్య క్రమం నిర్వహించడం జరుగుతుంది. ఏఐ సిసి అబ్జర్వర్లు, టీపీసీసీ కోఆర్డినేటర్స్. జిల్లా కాంగ్రెస్ నాయకులు హాజరవుతున్నారు.

## రేషన్ షాప్‌ను తనికి చేసిన తాసిల్దార్

### రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటాం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని పందిళ్ళపల్లి ఎఫ్ పి షాపు ను తనిఖీ చేసిన తాసిల్దార్ బాబ్జీ ప్రసాద్. సదరు డీలర్ కు ఎఫ్ పి షాపు నందు నేమ్బోర్డులను ఏర్పాటు చేయాలని, లబ్ధిదారులకు సకాలం లో రేషన్ బియ్యం ఇవ్వాలని, సరిపడేంత రేషన్ బియ్యం నిల్వలు ఉంచాలని తగు సూచనలను జారీ చేశారు. బియ్యం అక్రమ రవాణా లాంటివి జరిపితే వెంటనే చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ హెచ్చరించారు. తాసిల్దార్ వెంట చింతకాని రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ ఏకవీర, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## 18న బీసీ సంఘాల జేఏసీ బంద్ పిలుపు

### పిడిఎస్‌యు,టిఎస్పిటి ఎన్ఎస్ఎఫ్, విద్యార్థి సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నాడు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా విద్యార్థి సంఘాల నాయకులు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు,పుట్ట భాస్కర్, టీఎస్పీ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ బీసీలకు 42 % శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18వ తేదీ బంద్ కార్యక్రమానికి మద్దతు తెలియ జేస్తుంది.సామాజిక న్యాయం సకల రంగాల్లో న్యాయం జరగాలని మేము ఎంత మందిమో, మాకు అంత వాటా జనాభా ప్రకారం ప్రతి ఒక్కరికి రావాలని విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో శాసన రంగాల్లో ప్రతి ఒక్కరి వాటాను ఎవరికి వారు పంచాలని అభిప్రాయాన్ని రాష్ట్ర కమిటీ భావిస్తుంది వారి న్యాయమైన డిమాండ్ స్థానిక సంస్థల్లో బీసీలు134 ఉపకులాల ఉన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు ప్రకటించిన విషయం తెలిసిందే,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థలో ఎన్నికలో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి రిజర్వేషన్లను అమలు చేయడం జరిగింది, కానీ నోటి కాడి ముద్దను లాగేసుకున్న అగ్రవర్ణాలు,రెడ్డి జాగృతి తరపున మాధవరెడ్డి హైకోర్టులో కేసు వేసినందున హైకోర్టు స్టే విధించింది, అగ్రవర్ణాలు బీసీలకు మోసం చేసే కుట్ర ఏదైతే జరుగుతుందో దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలని



డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల జేఏసీ ఏదైతే బందుకు పిలుపును ఇచ్చిందో దాన్ని విద్యార్థి సంఘాలుగా జిల్లావ్యాప్తంగా పాల్గొని మద్దతు తెలియజేయాలని పిలుపునిస్తున్నాం, ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ప్రకాష్, శ్రీకాంత్, రాజు, సాయికుమార్, రాజేందర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి మద్దతు తెలిపిన ఎస్‌జిటి ఉపాధ్యాయులు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను నోడల్ ఆఫీసర్ గా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో కు విద్యాశాఖ అధికారులకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రీన్ బ్యాడ్జ్ లు ధరించి తెలంగాణ ప్రభుత్వం కు మద్దతు తెలిపారు . ఈ సందర్బంగా ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ మాట్లాడుతూ నోడల్ ఆఫీసర్ భాధ్యతలను ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులకు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారిచేయడం సంపూరగా ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం స్వాగతిస్తు దని అన్నారు. అదేవిధంగా నెలకు ఒకసారి నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాల నిర్వాహణను, బాధ్యతలను సైతం ఎల్ఎఫ్ఎల్ ప్రధానో పాధ్యాయులకు అప్పగించాలని,ఇదే స్ఫూర్తితో రాబోయే రోజులలో ఎస్ జి టి ఉపాధ్యాయులు అందరూ ఐక్యంగా ఉద్యమించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులు సాయిరాం, చైతన్య, సత్యనారాయణ, తదితరులు, పాల్గొన్నారు.

## దోకుపర్తికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

మండలపరిధిలోనిచిన్నమండవగ్రామానికిచెందినగ్రామ కాంగ్రెస్ నేతడోకుపర్తిగోపాలరావు తండ్రి డోకుపర్తి చిన్నసత్యం తుదిశ్వాస విడిచారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులుఅంబటి వెంకటే శ్వరావు, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు, సీనియ ర్నాయకులు మరీదు రామకృష్ణగౌడ్, ఆత్మకూరి రవికుమార్, పర్చగాని సీతయ్య, పర్చగాని తిరుపతి రావు, శామాకూరి రామారావు, మోచర్ల చంద్రశేఖర్, మోచర్ల వెంకటేశ్వరావు, వలపట్ల రమేష్ అరి కోట్ల ఏషోబ్, పరుశరామ్ తదితరులు వారికినివాళులు అర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బాన్సువాడలో కాంగ్రెస్ సంఘటన్ సృజన్ అభియాన్ మహోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడి ఎంపికలో భాగంగా ఏర్పాటు చేసిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్, రాజ్యసభ ఎంపీ రాజ్ పాల్ ఖరోలా కి బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. అనంతరం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్ పాల్ ఖరోలాకి శాలువాతో సన్మానించిన పోచారం భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాన్సువాడలో కాంగ్రెస్ సంఘటన్ సృజన్ అభియాన్ సభలో పాల్గొన్న బోర్లం నాయకులు కార్యకర్తలు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్‌లో జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ సభలో జిల్లా కామారెడ్డి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్నిక అభిప్రాయ సేకరణ కోసం జరిగిన సభలో బోర్లం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కే. శ్రీనివాసరెడ్డి, సతీష్ గౌడ్,రాజేశ్వర్ గౌడ్, గోపన్ పల్లి సాయిలు, సయ్యద్ జలీల్,మన్నె చిన్న సాయిలు, పుట్టి లక్ష్మణ్, ముంబాయి కాశీరాం, సత్యం, మంద పోచయ్య, మన్నె రమేష్, సయ్యద్ అమీన్, పెద్దపుల రాంలు కమ్మరి గంగారం, మోచి గంగారాం, పెద్ద పూల గంగారం, చిలుక కాశీరాం, పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కు అర్బన్ ఎమ్మెల్యే మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఈనెల 18న రాష్ట్ర బీసీ జేఏసీ సంఘం పిలుపునిచ్చిన బంద్ ఫర్ జస్టిస్ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ప్రతినిధులు కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలు కష్టపడే కులాల ని, వారికి న్యాయమైన వాట దక్కాలని అన్నారు. బీసీలు అంటే తనకు ఎనలేని గౌరవమని, వారి కోసం తాను ముందు వరుసలో ఉండి వారికి న్యాయం చేసే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, దర్శనం దేవేందర్, శంకర్, బసవసాయి చంద్రకాంత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## వివాహ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి పట్టణం జెన్ కన్వెన్షన్ హాల్లో జరిగిన బాన్సువాడ గ్రామీణ ఇబ్రాహీం పేట్ గ్రామ మాజీ సర్పంచ్,తన సమీప బంధువు(బావ మరిది)నారాయణ రెడ్డి మనుమడు(శశిందర్ రెడ్డి–మానసల కుమారుడు) ప్రభాత్ రెడ్డి వివాహ నిచ్చితార్థ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై కాబోయే వధూ–వరులు ప్రభాత్ రెడ్డి–రోహిణి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి–పుష్ప,పోచారం డా రవీందర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తోపాటు తదితరులు, పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 17-10-2025


# కాంగ్రెస్ వైఫల్యాలు తెలిసేలా బాకీ కార్డులు

**మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ**

**కాంగ్రెస్ నాయకులను నిలదీయండి**

**బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంకు వచ్చి నేటికీ ఒక పథకాన్ని సైతం ప్రజలకు సరిగా అందించలేదని, ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బిఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ రాజా రమేష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని పాత బస్టాండ్ జాతీయ రహదారి వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ కార్యక్రమానికి ఆయన టిఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి వ్యాపారులకు, ప్రజలకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, గ్యారంటీల పేరుతో మోసం చేసి గద్దెనెక్కిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 22 నెలల గడిచిన గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆరోపించారు. మహిళలకు, విద్యార్థులకు, ఒంటరి మహిళలకు, రైతులకు, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రతీ ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ బాకీ పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలు తెలిపేలా కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కాంగ్రెస్ బాకీ కార్డులు ప్రజలకు చేర్చాలని సూచించారు. చెన్నూరు నియోజకవర్గ ఓట్లతో గెలిచి, మంత్రి పదవి చేపట్టిన గడ్డం వివేక్ స్థానిక యువతకు 40 వేల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికలో చేసిన హామీని అటకెక్కించి, వారి ఇంట్లో మాత్రం మూడు ఉద్యోగాలు పొందారని ఎద్దేవ చేశారు. ప్రతి మహిళకు 2500 అని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ తెలంగాణ లోని ప్రతి మహిళకు ఈ 22 నెలలో 55000 బాకీ పడ్డారని, కళాశాలలో చదువుతున్న యువతికి స్కూటీ, ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం తదితర పథకాలు ఊసే లేకుండా పోయిందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్, తోట సురేందర్,బట్టు రాజ్ కుమార్, కనకం రవీందర్ , పల్లె నర్సింహులు, మంతెన సుమన్, ముల్కల్ల రమేష్, అందె శ్రీకాంత్,సీపెల్లి సాగర్ బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, టీబీజీకేఎస్ నేతలు పాల్గొన్నారు.

## మాల మహానాడు రాక్స్ జిల్లా కన్వీనర్ గా నక్క శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మాల మహానాడు (రాక్స్, ఆర్ఏసిసిఎస్) జిల్లా కన్వీనర్ గా మండలంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన నక్క శ్రీనివాస్ నియమితులయ్యారు. గురువారం కరీంనగర్ లో నిర్వహించిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో శ్రీనివాస్ కు సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రత్నాకర్ కు, సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేయడంతో పాటు మాలల హక్కుల కోసం పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సైనిక రాష్ట్ర అధ్యక్షుడు ఆసాది పురుషోత్తం, దళిత సామాజిక ఉద్యమకారులు బొజ్జ శరత్, తీగల శ్రీనివాస్ రావు, బల్లెం లక్ష్మణ్, గజెల్లి రాజు, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## డాక్టర్ జె.బాపురెడ్డి వర్ధంతి.. అన్నప్రసాదం వితరణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

స్వరాష్టం కొరకు 1969 విద్యార్థి దశ నుండి మొదలుకొని తెలంగాణ రాష్ట్రము వచ్చేవరకు పోరాటాలు చేసినటువంటి గొప్ప మనసున్న నాయకులు స్వర్గీయ డాక్టర్ జాల బాపు రెడ్డి మనకు దూరమై గురువారం నాటికి 1 సం : అయినది అందుకని వారు చేసిన త్యాగాలు మా ఉద్యమకారుల మదిలో వున్నవి బాపు రెడ్డి కి గురువారం మధ్యాహ్నం 12:00 గం. ఆర్ అండ్ బి అతిథి గృహంలో గణ నివాళులు అర్పించి 1:00 గంటలకు స్థానిక బాన్స్ వాడ అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ నిర్వయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బాపు రెడ్డి మిత్రబృందం డాక్టర్ బాబు సిందే,నార్ల రత్న కుమార్, సాగర్ సిందే, కొత్త కొండ భాస్కర్ తో పాటు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్ గుప్త, జిల్లా మీడియా కన్వినర్ దండు విజయ్,బాన్స్ వాడ మండల అధ్యక్షులు గంజివార్ చందు, కార్యవర్గ సభ్యులు భాస్కర్ గౌడ్,కాల్వ శ్యామ్, అగ్లవే రాజు, కృష్ణ, గంగారాం, హన్మాండ్లు,బాన్స్ వాడ మండల ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆల్ఫాన్సా కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని ఐదు సంవత్సరాలు పైబడిన విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి దత్తు మూర్తి గురువారం ప్రకటనలో తెలిపారు. 5, 15 సంవత్సరాల పైబడిన పిల్లలు తప్పనిసరిగా ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేయవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలాల్లో ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు చేసి, విద్యార్థులకు బయోమెట్రిక్ అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. యుడిఏఐ గణాంకాల ప్రకారం మండలంలో ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలు సుమారు 14 వేల మంది ఉండగా, అందులో 6 వేల మంది విద్యార్థులు బయోమెట్రిక్ అప్డేట్ చేయలేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎస్ఎన్జి ప్రైవేట్ ఏజెన్సీ భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులకు బయోమెట్రిక్ అప్ డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఐదు సంవత్సరాల పైబడిన విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్ణీత రుసుము చెల్లించి, విద్యార్థుల బయోమెట్రిక్ ను అప్డేట్ చేయాల్సిందిగా సూచించారు.

## తహాశీల్దార్ ఎదుట ఇరువురు నిందితుల బైండోవర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరువురు నిందితులను గురువారం పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మండల తహాశీల్దార్ పి సతీష్ కుమార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ, పట్టణానికి చెందిన పాత గంజాయి నేరస్తుడు మక్కల గంగాధర్ పై సస్పెక్ట్ షీట్ సైతం కలదని, రానున్న ఆరు నెలల కాలానికి గంగాధర్ తన నేర ప్రవృత్తిని వీడి, సత్ప్రవర్తనతో ఉండాలని సూచిస్తూ మండల తహాశీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా సింగరేణి కేకే ఓసిపి స్టోర్స్ లో మంగళవారం ముగ్గురు నిందితులు దొంగతనానికి యత్నించగా వారిలో ఇరువురు నిందితులు బావండ్లపెల్లి శివ, సెగ్గాం అజయ్ లను సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది పట్టుకొని, పోలీసులకు అప్ప గించడం తో వారిపై కేసు ఆ కేసులో పరారిలో ఉన్న మరో నింది తుడైన సల్ల వెంకటేష్ ను గురువారం అదుపులోకి తీసుకొని, అతనిని సైతం మండల తహాశీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల తహాశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, నేర ప్రవృత్తిని మాని, సత్ప్రవర్తనతో ఉండాలని సూచించారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమించితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్లాగ్ డే వారోత్సవాల నిర్వహణ

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి సంవత్సరం మాదిరిగానే పోలీస్ అమరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా ఘనంగా సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 21 నుండి 31 వరకు పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వహించి, పోలీసుల విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, ప్రజల రక్షణలో పోలీసులు సేవలు, పోలీసులు ప్రతిభ, త్యాగాలు మొదలగు విషయాలు ప్రజలు తెలియజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పోలీసులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కేటగిరి ఒకటిలో కానిస్టేబుల్ అధికారి నుండి ఏఎస్ఐ స్థాయి అధికారి వరకు పని ప్రదేశంలో లింగ వివక్షత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా కేటగిరీ 2లో ఎస్ఐ అధికారి స్థాయి నుండి పై స్థాయి అధికారి వరకు గ్రౌండ్ లెవల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయడం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాసరచన పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో నిర్వహించాలని, 500 పదాలు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డులు ప్రధానం చేయడం తోపాటు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న అర్హత లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం, సైకిల్ ర్యాలీ నిర్వహణ, పోలీస్ అమరవీరుల కుటుంబాలను పరామర్శించి, వారి త్యాగాలకు గుర్తుగా నివాళులర్పించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల, సమాజ రక్షణలో తమ ప్రాణాల సైతం పెట్టి పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ సంబంధిత అంశం మీద ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం లు తీయడానికి జిల్లాలో ఆసక్తిగల యువత, ఔత్సాహిక ఫోటో గ్రాఫర్లు ముందుకు రావాలని కోరారు. ఇందులో బాగా పోలీసుల త్యాగాలు పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే విధంగా తీసిన మూడు ఫోటోలు, మూడు నిమిషాల నిడివి గల షార్ట్ ఫిలిమ్స్ తీసి పంపిస్తే వాటిని రాష్ట్రస్థాయి పోటీలో పంపించడం జరుగుతుందన్నారు. ఈ షార్ట్ ఫిలిం మూడు నిమిషాలు మించి ఉండకూడదని, 10ఐ8 సైజ్ ఫోటోలను, షార్ట్ ఫిలిం లను పెన్ డ్రైవ్ లో వారి పూర్తి వివరాలతో అందజేయాలని సూచించారు. కమిషనరేట్ స్థాయిలో ఎంపికైన మూడు షార్ట్ ఫిలిం లను, ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల గురించి హైదరాబాద్ డిజిపి కార్యాలయానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఫోటోలు, వీడియోలు అక్టోబర్ 23 లోగా స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో అందించాలని సూచించారు. అక్టోబర్ 21 నుండి 31 వరకు పబ్లిక్ స్థలాల్లో పోలీస్ అమరుల గురించి తెలుపుతూ పోలీస్ కళాబృందంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లలో పోలీస్ అమరవీరుల బ్యానర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 21న పోలీస్ హెడ్ క్వార్టర్ నందు పోలీస్ అమరవీరుల సంస్మరణలో ఘనంగా నివాళులు అర్పిస్తూ స్మృతి పరేడ్, పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, భరోసా కల్పించాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**హాజీపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి, వారికి భరోసా కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన మంచిర్యాల జోన్ హాజీపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. హాజీపూర్ పోలీస్ స్టేషన్ చేరుకున్న ఆయనను పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, పనితీరు, తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును, సంబంధిత పోలీస్ సిబ్బందిని శాఖాపరమైన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ కు సమాచారం సేటు ద్వారా అందించడం గురించి రిసెప్షన్ సిబ్బందితో కమ్యూనికేషన్ సేటు ద్వారా కంట్రోల్ రూమ్ కి మాట్లాడించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి క్షుణ్ణంగా తనిఖీ చేసి, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధి గ్రామంలో జరిగే నేరాల గురించి, సమస్యల గురించి, ప్రజల జీవన విధానం గురించి, పరిస్థితుల గురించి, ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడి, డిసి లు, మిస్సింగ్ ప్రాపర్టీ, నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, విజువల్ పోలీసింగ్, పాట్రోలింగ్ నిర్వహించాలని,సందర్శించి ప్రజలతో మమేకమై, ప్రజలలో నమ్మకాన్ని కలిగించడంతోపాటు పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని సూచించారు. ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు మర్యాదపూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.రోడ్డు ప్రమాద నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో సిపి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డిసిపి ఏ భాస్కర్, మంచిర్యాల ఏసిపి ప్రకాష్,రూరల్ సిఐ అశోక్ కుమార్,ఎస్ఐ స్వరూప్ రాజ్ లు పాల్గొన్నారు.

## 18న రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లాలో అక్టోబర్ 18న నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్ లో పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, నేరెళ్ళ వెంకటేష్, పోలు శ్రీనివాస్ లు కోరారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అధిక సంఖ్యలో కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా అణచివేస్తూ, బీసీల హక్కులను కాలరాస్తున్న అగ్రవర్ణ కుట్రల వల్ల 42 శాతం రిజర్వేషన్లకు రాష్ట్ర హైకోర్టు స్టే విధించిందని తెలిపారు. బీసీల హక్కుల కోసం జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం సేవలు కావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 18న జరగబోయే రాష్ట్ర బంద్ లో అన్ని కుల, విద్యార్థి, కార్మిక, కర్షక, వ్యాపార, ప్రజా సంఘాలు, ఆటో యూనియన్లు, మహిళా సంఘాలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, అదేవిధంగా పట్టణంలోని అన్ని కుల సంఘాలు మద్దతు తెలుపుతూ నిరసన ర్యాలీలో పాల్గొనాలని కోరారు. స్థానిక సంస్థ ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగ, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేద్దామని పిలుపునిచ్చారు. బీసీల హక్కుల కోసం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బత్తుల సతీష్ బాబు, రాంసాని శేఖర్, బేర వేణుగోపాల్, దేవరపల్లి ప్రభాకర్, వై రాజు, జమల్పురి నర్సోజి, గట్ల సారంగపాణి, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, పోల్ కుమార్, నరసింహ చారి, రాయబారపు వెంకన్న, సముద్రాల శ్రీనివాస్, తరిగొప్పుల సంపత్ లు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి నేత సత్యనారాయణ నాకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని మేదరి బస్తీకి చెంది ఏకుల సత్యనారాయణ సింగరేణి ఏరియాలోని కేకే ఓసీపీ లో ఈపి ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తూ, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా పట్టణంలోని మేదరి బస్తీ వాసులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఆయన సతీమణి సుశీల దంపతులను బస్తీ వాసులు శాలువాతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్య నారాయణ మాట్లాడుతూ,తనకు లభించిన పదవి బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ, నిస్వార్థంగా కార్మికులకు సేవలు అందిస్తూ, అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనను సన్మానించిన బస్తీ వాసులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తనకు పదవి రావడానికి సహకరించిన యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు పిల్లి సాయిలు, తులసి మదన్,నిచ్చకోల నాగేశ్వరరావు, పిల్లి రవి, తోట నరహరి, ఆకుదారి లక్ష్మీ నారాయణ, నూతి అంజయ్య, నర్సింగోజు వీరబ్రహ్మాచారి, మాదరి కీర్తి రావు,మొలుమూరి రమేష్,మంత్రి నర్సయ్య,కొంటూ రాజనర్సు,లక్ష్మణ్,శనిగారపు చంద్రమౌళి,లక్ష్మీ లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 17-10-2025



# బీసీ బంద్ కు అఖిలపక్ష పార్టీల మద్దతు

**జై కొట్టిన పార్టీలు, సంఘాలు, డాక్టర్లు, న్యాయవాదులు, జర్నలిస్టుల మద్దతు**

**బీసీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో బంద్ విజయానికి కార్యాచరణ సిద్ధం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

42 శాతం రిజర్వేషన్ కోసం చేపట్టనున్న బీసీ బంద్ కు అఖిలపక్ష పార్టీల మద్దతును ప్రకటించాయి. తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు ఈనెల 18న తలపెట్టిన బిసి బంద్ కు కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, టిడిపి, సీపీఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా, ఎమ్ఐఎం పార్టీలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలు, డాక్టర్లు, లాయర్లు, మహిళా సంఘాలు, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, జర్నలిస్టు సంఘాలు, బీసీ సంఘాలు, గంజి వర్తక సంఘం, దద్వాయి సంఘం, మర్చంట్ అసోసియేషన్ అసోసియేషన్, సిల్వర్ అండ్ గోల్డ్ మర్చంట్ అసోసియేషన్, బట్టల దుకాణాల అసోసియేషన్, విద్యాసంస్థలు, విద్యార్థి సంఘాలు, కిరాణా దుకాణం అసోసియేషన్ అన్ని మూకుమ్మడిగా బిసి బంద్ కు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గీతా భవన్ లో సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ అన్ని సంఘాలు ప్రత్యక్షంగా బంద్ లో పాల్గొంటామని బీసీ జేఏసీకి హామీ ఇచ్చాయి. ప్రజాస్వామ్య బద్దంగా శాంతియుతంగా బీసీ జేఏసీ పిలుపుని చ్చింది. వక్తలు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం అమలు జరిగే వరకూ శాంతి ఉద్యమం చేస్తామని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటం లోను తెలంగాణ ఉద్యమ సమయం లోనే గాక నేటి వరకు ప్రతి సందర్భంలోనూ బీసీలకు జరుగు తున్న అన్యాయాలపై ఏకరువు పెట్టారు. సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ను ఎలా కల్పించారో అదే పద్ధతిలో బీసీ రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా పద్ధతిలో బీసీలకు 60 శాతం వాటా దక్కవలసిందేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ ఎవరు అడగకున్నా 10 శాతం రిజర్వేషన్ అమలు చేశారని, బీసీలు రిజర్వేషన్ పెంపును కోరుతున్న రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. తమ బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నందుకు బదులుగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో వర్గీకరణ జరగాల్సిం దేనని తాము సైతం కోర్టుకు పోతామని కుక్క కాటుకు చెప్పు దెబ్బల జవాబు ఇస్తామని హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోటాలో ఉన్న పది శాతం ఎవరిదని ప్రశ్నించారు. ఆది జనరల్ కోట నుంచి ఇచ్చారని ఆ జెనరల్ కోటాలో బహుజనల వాటా తొమ్మిది శాతం ఉందని స్పష్టం చేశారు. ఆ ఈడబ్ల్యూఎస్ 9% వాటాను బహుజనులకు పంచాల్సిందేనని తేల్చిచెప్పారు. 10% ఈడబ్ల్యూఎస్ కు రిజర్వేషన్ ఇవ్వడం వల్ల జనరల్ కోటాలో తమ బహుజనులు 9% వాటా కోల్పోతున్నారని పెర్కొన్నారు. ఈ వాటా బహుజనులది కాదు అనే దమ్ము ఎవరికైనా ఉందా అని సవాల్ విసిరారు. జనరల్ కోట 50% నుంచి 40 శాతం తగ్గించడం బహుజనుల హక్కులను కాలరాయడం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ చైర్మన్ పోతనకర్ లక్ష్మీనారాయణ, నరసయ్య టిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ చెడిపి చైర్మన్ దాదన్న గారి విఠల్రావు, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజ నరేందర్ గౌడ్, సిపిఐ జిల్లా నగర కార్యదర్శి ఓమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంతా నగర కార్యదర్శి సుధాకర్, బిసి రాజ్యాధికార పార్టీ నాయకులు గంగాధర్, ఎంఐఎం నాయకులు పాష, టిడిపి నాయకులు కోయాడి నర్సింలు, పి.ఎం.పి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పులగం మోహన్, డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ విశాల్, బార్ అసోసియేషన్ నాయకులు శ్యామ్, మేరు సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంతరావు, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు ఎనుగందల మురళి, జర్నలిస్ట్ ఫోరం నాయకులు జమాల్పూర్ గణేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాకాల నర్సింలు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైర శేఖర్, గాయత్రి విశ్వకర్మ వడ్రంగి సంఘం అధ్యక్షుడు కే. సంజీవ్, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆదే ప్రవీణ్, వంజరి సంఘం జిల్లా నాయకులు మాస్టర్ శంకర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారా గౌడ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నవతే ప్రతాప్, బిసి ఇంటలెక్చువర్ ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు భూస శంకర్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఎం డల ప్రదీప్, జేఏసీ కమిటీ నాయకులు చింతకాయల రాజు, జర్నలిస్టులు పంచారెడ్డి శ్రీకాంత్, రవీందర్ గౌడ్, చత్రపతి శివాజీ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు, బీసీ జేఏసీ నాయకులు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యారంగ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను మండల తహశీల్దార్ రాఘవేందర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డిలతో కలిసి సందర్శించి కొనసాగు తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాలలో బాలికల మూత్రశాలలు, విద్యుత్, లైటింగ్, పెయింటింగ్, గదులకు అవసరమైన మర మ్మత్తులు, ఇతర అవసరమైన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధి కారులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నూతన మెనూ అమలు చేస్తూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని లక్షెట్టిపేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ లింగ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైకియాట్రిస్ట్ డాక్టర్ సునీల్ కుమార్ పిల్లల మానసిక సమస్యలపై విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడిని ఎలా నివారించుకోవాలో, లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎలా సన్నద్ధం కావాలో చక్కగా వివరించారు. అదేవిధంగా ఏవైనా మానసికంగా బాధలు అనిపిస్తే కచ్చితంగా పక్కవారితో పంచుకోవాలని, ఈ విధంగా చేస్తే చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. ఇంకా చెప్పుకోలేని సమస్య ఎదురైనప్పుడు, మొహమాట పడకుండా టోల్ ఫ్రీ నెంబర్ 14416 కి కాల్ చేసి సమస్య వివరించాలని, తప్పకుండా మానసిక సమస్య తీరుతుందని తెలిపారు. అనంతరం ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు చేయవలసిన అత్యవసర ప్రాథమిక చికిత్స సిపిఆర్ గురించి విద్యార్థులకు వివరించి, విద్యార్థులతో సైతం సిపిఆర్ చేయించారు. జిల్లా అధికారి లింగారెడ్డి ధూమ పానం మనుషుల ఆరోగ్యానికి ఎంత హాని చేస్తుందో వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రమా కళ్యాణి మాట్లాడుతూ, పిల్లలకు తెలియనటువంటి చక్కటి విషయాలను చాలావరకు తెలియ పరచి నందుకు వైద్య అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గీతాంజలి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శిరీష, హెల్త్ సూపర్వైజర్ పల్లవి, మెంటల్ వెల్ బీయింగ్ ట్రైనర్స్ గీతాంజలి, సుజాత, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ సంఘాల బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బీసీ రిజర్వేషన్ అమలుకై బీసీ సంఘాలు అక్టోబర్ 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు బెల్లంపల్లి పట్టణ సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిపిఐ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి తెలిపారు. సిపిఐ, బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం బెల్లంపల్లి పట్టణ కార్యాలయం బాసెట్టి గంగారాం విజ్ఞాన్ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకుండా రెడ్డి సామాజిక వర్గం, బిజెపి పార్టీ అడ్డుపడడం తగదని తెలిపారు. రెడ్డి సామాజిక వర్గం హైకోర్టులో వేసిన పిటీషన్ ను వెనక్కి తీసుకొని, స్టేను వెంటనే రద్దు చేయించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించడానికి దోహదపడాలని సూచించారు. పార్లమెంట్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా వెంటనే చట్టాన్ని చేయాలని కేంద్రం లోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే విధంగా జీఓ 9 ని తీసుకువచ్చి షెడ్యూల్ ప్రకటించిన, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు ఆగి పోయాయని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ ఇస్తుండగా చట్టం తీసుకువచ్చి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 9వ షెడ్యూల్ ప్రకారం చట్టాన్ని చేసి, బీసీలకు సైతం ప్రజాప్రతినిధులుగా ఎన్నికైయ్యే అవకాశం కల్పించాలన్నారు. అక్టోబర్ 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార, వాణిజ్య, విద్య సంస్థలు సహకరించి, బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజన్న, మేకల రాజేశం, పట్టణ కార్యవర్గ సభ్యులు బియ్యాల ఉపేందర్, బొంకురి రామచందర్, పులిపాక స్వామి దాస్ లు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్య వ్యవస్థ అభివృద్ధి చర్యలలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి పరిశీలించారు. పనుల నిర్వహణలో నాణ్యమైన సిమెంట్, ఇసుకను వినియోగించాలని, పనులలో నాణ్యత పాటించాలని తెలిపారు. తెలంగాణ సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల, సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని చెన్నూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి పరిశీలించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన విద్యుత్, మూత్రశాలలు, భోజనశాల ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా నీటి ట్యాంకులు నిర్మించి త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. చెన్నూరు పట్టణంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్బీఐ లైఫ్ నుండి ఎడపల్లిలో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి గ్రామానికి చెందిన కంజర్ సంతోష్ కుమార్ గుండెపోటుతో కొద్ది నెలల క్రితం తన నివాసంలోనే మృతిచెందారు. 2024 జూన్ నెలలో ఆయన ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఫైనాన్షియల్ అడ్వైజర్ పవన్ డల్లాస్ సహాయంతో ఒక పాలసీ తీసుకున్నారు. అయితే పాలసీ తీసుకున్న ఆరు నెలల వ్యవధిలోనే గుండెపోటుతో ఆయన మరణించడంతో, నామినీ అయిన తల్లి శకుంతలకి ఎస్బిఐ లైఫ్ సంస్థ 8లక్షల 90 వేల రూపాయల చెక్కును అందజేసింది. ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ పడమటి నరేష్, టెరిటరీ మేనేజర్ గుబిలి నవీన్, ఫైనాన్షియల్ అడ్వైజర్ పవన్ డల్లాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్బిఐ డీఎస్ఎం మాట్లాడుతూ... ఇప్పటి రోజుల్లో కుటుంబ భద్రత కోసం ఇన్సూరెన్స్ చాలా అవసరమని, అకాల మరణం వంటి సందర్భాల్లో ఇన్సూరెన్స్ కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తుంది అని పేర్కొన్నారు

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.



హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ను గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రేమ్ సాగరత రావు ఆరోగ్యం కుదుటపడాలని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# రైతుల నిరసనతో ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్ళు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా తమ పంటను సేకరించడంలో జాప్యం జరుగుతోందని, ఈ కారణంగా అకాల వర్షాల వల్ల ధాన్యం మొత్తం తడిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎడపల్లి మండలం రైతులు బుధవారం బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కొనుగోళ్లు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డెక్కారు. దీంతో స్పందించిన అధికారులు ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో గురువారం ఎడపల్లి సొసైటీ ఆధ్వర్యంలో రైతుల ధాన్యంను తూకాన్ని వేసి కొనుగోళ్ళ ను ప్రారంభించారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

# అలసత్వం వహిస్తున్న హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

**పిడిఎస్యు, ఏఐఎస్బి ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు ఫిర్యాదు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.



జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తూ విధుల్లో అలసత్వంగా వ్యవహరిస్తున్న ఏఎస్డబ్ల్యూఓ, దొనబండ హాస్టల్ వార్డెన్ సురేష్, బెల్లంపల్లి ప్రీ మెట్రిక్ బాయ్స్ హాస్టల్ వార్డెన్ కోరుట్ల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు, ఏఐఎస్బి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వీరిపై గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్, ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్ని గౌడ్ లు మాట్లాడుతూ, జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ వసతి గృహాల్లో దొనబండ హాస్టల్ వార్డెన్, ఏఎస్డబ్ల్యూఓ సురేష్ తన హాస్టల్లో సమయపాలన పాటించకుండా, నిర్లక్ష్యంగా ఉంటూ, తన సొంత పనులకు తిరుగుతూ, సరిగా విధులు నిర్వహించడం లేదని, హాస్టల్లో విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వకుండా, మెనూ పాటించకుండా, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా బెల్లంపల్లి హాస్టల్ వార్డెన్ కోరుట్ల శ్రీనివాస్ విద్యార్థులకు పల్లిపట్టిలు, అరటిపండ్లు పెట్టకుండా, కాస్మోటిక్స్ చార్జీలు చెల్లించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. ఇటీవల ఒక హాస్టల్ తనిఖీల కోసం ఏఎస్డబ్ల్యూఓ సురేష్ వెళ్ళగా తనతో పాటుగా నిబంధనలకు విరుద్ధంగా బెల్లంపల్లికి చెందిన మరో హాస్టల్ వార్డెన్ ను తీసుకెళ్లడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. లక్షెట్టిపేట్ లోని పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్ లో 40 మంది విద్యార్థులు ప్రొసీడింగ్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏఎస్డబ్ల్యూ కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ప్రొసీడింగ్స్ అంశాన్ని మంత్రికి ప్రత్యేకంగా వివరించినట్లు తెలిపారు ఈ విషయమై మంత్రి లక్ష్మణ్ స్పందిస్తూ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీని ఫోన్ లో సంప్రదించి, వెంటనే విచారణ ప్రారంభించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏఎస్డబ్ల్యూఓ పై, మెనూ పాటించని బెల్లంపల్లి హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. విధుల్లో అలసత్వంగా వ్యవహరిస్తున్న అధికారులపై, వార్డెన్ లపై విచారణకు ఆదేశించానని, ప్రభుత్వ పరంగా, శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
17-10-2025


## గురుకులాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ



**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 17 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా లక్షెట్టిపేట (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాల నకలు ప్రతులు జత పరచాలని సూచించారు. లక్షెట్టిపేట, చెన్నూరు, మందమర్రి, బెల్లంపల్లి (బాలికలు), బెల్లంపల్లి, కాసిపేట, కోటపల్లి, మంచిర్యాల, జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను అక్టోబర్ 18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి, భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్సి 6, ఎస్టి 2, బీసీ 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు ఉన్నాయని, 7వ తరగతిలో బీసి 5 సీట్లు, 8 వ తరగతిలో ఎస్సి 4, ఎస్టి 1, బీసీ 10, జనరల్ 6, మైనారిటీ 5, 9వ తరగతి లో ఎస్సి 3, ఎస్టి 4, బీసీ 4, జనరల్ 5, మైనారిటీ 3 సీట్లు ఉన్నాయని తెలిపారు. బాలుర గురుకులాలలో 5వ తరగతిలో ఎస్టి 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు, 6వ తరగతిలో ఎస్సి 9, ఎస్టి 5, జనరల్ 1, మైనారిటీ 6 సీట్లు, 7వ తరగతిలో ఎస్సి 5 సీట్లు, 8వ తరగతిలో ఎస్సి 8, బీసీ 8, జనరల్ 6, మైనారిటీ 8, 9వ తరగతి లో ఎస్సి 11, బీసీ 4, ఓసీ 7, మైనారిటీ 5 సీట్లు ఉన్నాయని తెలిపారు.

## ధాన్యశ్రీ సంస్థ, మహిళా రైతులను వ్యాపారవేత్తలుగా ఎదగే దిశగా ప్రోత్సహిస్తోంది

**నిర్మల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి**



టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్‌జిల్లా ప్రతినిధి

ధాన్యశ్రీ సంస్థ, మహిళా రైతులను వ్యాపారవేత్తలుగా ఎదగే దిశగా ప్రోత్సహిస్తోంద ని నిర్మల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి అన్నారు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో, నిర్మల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యశ్రీ మహిళా ఉత్పత్తి దారుల సంస్థ రూపొందించిన సూక్ష్మ హరిత ఆహారంతయారీ, మార్కెటింగ్ కార్యక్రమం గురువారం ఉదయపు నడకలో, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1500 మంది మహిళా రైతుల సభ్యత్వంతో ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను నాణ్యమైన సేంద్రియ పద్ధతుల్లో విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారుచేసి మార్కెట్ చేయడం ద్వారా సంస్థ మరింత లాభాలు సాధించే అవకాశం ఉందని అమె అన్నారు. సభ్యులకు సూక్ష్మ హరిత ఆహారం ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు ఆహారంలో మైక్రో గ్రీన్స్‌ను చేర్చడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు, రక్తపోటు నియంత్రణలో ఉండడం, రక్త శుద్ధి, హిమోగ్లోబిన్ పెరుగుదలతో పాటు శరీరానికి అవసరమైన ఫైబర్, ఆంటీ ఆక్సి డెంట్లు పుష్కలంగా అందుతాయి. మైక్రో గ్రీన్స్ వినియోగం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజ నాలు కలుగుతాయని డిఆర్డిఓ తెలిపారు. మహిళా రైతులు సేంద్రియ ఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా స్వయం సమృద్ధిని సాధించడం సంతోషకరమని ఆమె పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరాగ పూర్తి చేయాలి

**నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరాగ పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బందితో అయాన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ అనుమతులు లభించిన ఇండ్ల పనులు ఆలస్యం కాకుండా దశలవారీగా పూర్తి చేయాలని సూచించారు. మార్క్ అవుట్, బేస్‌మెంట్ తదితర దశల్లో పూర్తయిన ఇండ్ల వివరాలను వెంటనే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా ఇప్పటికే పూర్తి అయిన, కొనసా గుతున్న ఇండ్ల పనుల పురోగతిని సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీ వోలు, హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులు వేగవంతం చేయాలని సూచించారు. తుది దశలో ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనచో మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయాలు కల్పించేలా చూడాలని అన్నారు. గ్రామ, మండల స్థాయి అధికారులు సమయానికి విధులకు హాజరు కావాలని, నిర్లక్ష్యం చూపినవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఈజీఎస్ నిధుల ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టిన చోట వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా ప్రారంభం కాని పనులు తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్, విద్యా, పంచాయతీ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు అనుబంధ ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ సమ్మక్క డిమాండ్ చేశారు. గురు వారం జిల్లాలోని బెల్లంపల్లి సీఐటీయు కార్యాలయంలో సిఐటియు నాయకుడు గోమాస ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, ఆశా వర్కర్లుగా కొన్ని సంవత్సరాలుగా పేదలకు వైద్యం అందిస్తూ, అనేక ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత , పెన్షన్ ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కల్పిం చాలని అనేక ఆందోళన పోరాటాలు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆశాల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విమర్శించారు. ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ ఆశాల హక్కుల సాధనకై జరిగే ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) 3వ జిల్లా మహాసభలు అక్టోబర్ 25న మంచిర్యాల పట్టణంలో జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని పీహెచ్సిల నుండి ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని,మహా సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్,మండల కన్వీనర్ చల్లూరి దేవదాస్ లు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మితమవుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళా సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయ సంఘాల సభ్యులకు రుణ సదుపాయాలు కల్పించి వ్యాపారాలు చేసి ఎదిగేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డు సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలో నూతన ఓటరు కార్డులు, ఓటరు జాబితా సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ, నూతన ఓటర్ కార్డు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు పైబడిన ఓటర్లను గుర్తించాలని, వారి వివరాలను తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు, బూత్ స్థాయి అధికారులను నియమించి వారి వివరాలను పోర్టల్ లో నమోదు చేయాలని, వారికి నూతన ఓటరు కార్డులను అందించాలని తెలిపారు. ఫారం 6, 7, 8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, నూతన ఓటర్ కార్డుల కొరకు నమోదు చేసుకున్న అర్హత గల అభ్యర్థులకు తపాలా శాఖ ద్వారా ఓటరు కార్డుల పంపిణీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, పంపిణీ చేయబడిన వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నూతనంగా నమోదైన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 100 సంవత్సరాల వయసు పైబడిన ఓటర్లను గుర్తించి వారి నిజ వయసు ఆధారంగా సవరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీకి చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీ, బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాకు ఒక్క అవకాశము ఇవ్వండి....!

**జిల్లాలో పార్టీ పటిష్టం చేయడాని కృషి చేస్తా**

**డీసీసీ అధ్యక్ష పదవీ కోసం బోరంచు శ్రీకాంత్ రెడ్డి దరఖాస్తు**

టైమ్స్ ఆఫ్ వార్త-ఆదిలాబాద్‌జిల్లా ప్రతినిధి



ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షునిగా తనకు ఒక అవకాశము ఇవ్వలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కోరారు. డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియపై చేపట్టనున్న అభిప్రాయ సేకరణక కోసం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నా ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక రాష్ట్ర జేవర్గి ఎమ్మెల్యే అజయ్ సింగ్ ను బోరంచు శ్రీకాంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి డీసీసీ అధ్యక్ష నియామకానికి సంబంధి ంచిన దరఖాస్తును బుదవారం సమర్పించారు. ఒక రైతు బిడ్డగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింతగా పటిష్టం చేయడాని కృషిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా పనిచేస్తానని వెళ్ళడించారు .డిసిసి పదవి కట్టబెడితే చిన్న పెద్ద నాయకులు అనే తేడా లేకుండా అందరినీ కలుపుకుని అటు కేంద్రం ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపితం చేయడనికి తన వంతుగ పని చెయ్యడం జరుగుతుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ , పార్లమెంట్ నియోజకవర్గలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడుతానని ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. డీసీసీ అధ్యక్ష పదవికి కానిసం అయిదు సంవత్సరాల సినీయర్టీ నీ పరిగణంలోకి తిసుకుంటున్న నేపత్యంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డికి డీసీసీ అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఉన్నట్టు ఆ పార్టీ వర్గల ద్వార తెలుస్తుంది. లేని పక్షంలో గోక గణేష్ రెడ్డి,నరేష్ జాదవ్ పేర్లు కూడ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే చాలా మంది ఆశావహులు డీసీసీ అధ్యక్ష పదవీ రేసులో ఉన్న విషయం తెలిసిందే. డిసిసి రేసులో ఉన్న ప్రదాన నాయకులు చాలా మంది వివిధ పార్టీల నుండి పిరాయింపులు చెసిన వారు కవడం ద్వర కాంగ్రెస్ పార్టీ సినియార్టి జాబితలో పెర్లు ఉన్న వారికి మాత్రమే డీసీసీ అధ్యక్ష పీఠం దక్కే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. ఇందులో భాగం గా అందరి వాడుగ జిల్లా కాంగ్రెస్ పార్టీ లో పెరు తెచ్చుకున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి వైపు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మొగ్గ చూపే అవకాశం ఉన్నట్టు చర్చ జరుగుతుంది.

## క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ అక్టోబర్16

గత రెండు రోజులుగా ఆదిలాబాద్ అర్బన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ వన్ మరియు మావల మండలం మావల ఉన్నత పాఠశాల, ఆదిలాబాద్ రూరల్ మండలం ఎంపీపీ ఎస్ యాపలగూడ పాఠశాలలో జరుగుతున్నటువంటి ఆధార్ కరెక్షన్, బయోమెట్రిక్ అప్డేట్ , బర్త్ సర్టిఫికెట్ రెసిడెన్సి సర్టిఫికెట్స్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. ఈ క్యాంపు లలో అన్ని సర్టిఫికెట్స్ అన్ని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఒకే దగ్గర తీసుకునే విధంగా ఏర్పాటు చేశామని ,దీనివల్ల మన జిల్లా విద్యార్థులు అపార్ ఐడిని అందరూ కలిగి ఉండడానికి సహకరిస్తుందని, దీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ మూడు మండలాల పరిధిలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పిల్లల ఆధార్ కార్డులలో అపారు జనరేషన్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే తప్పనిసరిగా ఏమైనా కరెక్షన్స్ ఉంటే ఈ కేంద్రాలలో చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సి వి ఎన్ రాజు ఈ డిస్టిక్ మేనేజర్ రవి గారు సెక్టోరల్ అధికారులు రఘు రమణ, తిరుపతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలాదేవి,మండల విద్యాధికారులు సోమయ్య మరియు రమేష్ రెడ్డి పాల్గొన్నారు. గత రెండు రోజులుగా ఆదిలాబాద్ అర్బన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ వన్,మావల మండలం మావల ఉన్నత పాఠశాల, ఆదిలాబాద్ రూరల్ మండలం ఎంపీపీ ఎస్ యాపలగూడ పాఠశాలలో జరుగుతున్నటువంటి ఆధార్ కరెక్షన్, బయోమెట్రిక్ అప్డేట్, బర్త్ సర్టిఫికెట్ రెసిడెన్సి సర్టిఫికెట్స్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి శ్రీ రాజశ్రీ తెలియజేశారు. ఈ క్యాంపు లలో అన్ని సర్టిఫికెట్స్ అన్ని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఒకే దగ్గర తీసుకునే విధంగా ఏర్పాటు చేశామని ,దీనివల్ల మన జిల్లా విద్యార్థులు అపార్ ఐడిని అందరూ కలిగి ఉండడానికి సహకరిస్తుందని, దీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ మూడు మండలాల పరిధిలోని పాఠశాల ప్రధానో పాధ్యాయులు తమ పిల్లల ఆధార్ కార్డులలో అపారు జనరేషన్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే తప్పనిసరిగా ఏమైనా కరెక్షన్స్ ఉంటే ఈ కేంద్రాలలో చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సివిఎన్ రాజు ఈ డిస్టిక్ మేనేజర్ రవి, సెక్టోరల్ అధికారులు రఘు రమణ, తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలాదేవి మండల విద్యాధికారులు సోమయ్య, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైస్ట్ పాఠశాల దగ్గర బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిమ్మాపూర్ కు చెందిన భీమా సుధాకర్ (65) మృతి చెందాడు. రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, సుధాకర్ తాను నివాసం ఉండే అపార్ట్మెంట్లోని గణేష్ కిరాణం షాప్ పనిమీద వెళ్లి, పని ముగించుకుని తిరిగి తన ద్విచక్ర వాహనం మీద ఇంటికి తిరిగి వస్తుండగా అదే సమయంలో మంచిర్యాల వైపు నుండి బెల్లంపల్లి వైపుకు వెళుతున్న ఆటో డ్రైవర్ ఆటోను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి, ఆటో తో ఢీకొట్టడంతో సుధాకర్ తీవ్ర గాయాల పాలై, కింద పడిపోయాడు. ప్రమాద విషయం తెలిసి సుధాకర్ కు కొడుకు వరుసైన భీమా నగేష్ ఘటనా స్థలానికి వచ్చి, సుధాకర్ ను తన కారులో హుటాహుటిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లగా, ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు సుధాకర్ మరణించాడని నిర్ధారించారు. ఈ మేరకు భీమా నగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు






నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడే మందలపు సాయిబాబా చౌదరి ఆధ్వర్యంలో ఉచిత కాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో కేపిహెచ్ బి 114 డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి పర్యవేక్షణ లో ఉచిత కాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని సాయిబాబా చౌదరి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ అవకాశాన్ని కాపీహెచ్ బి పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకువాలని కోరారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, రోడ్ నెంబర్ 20 ప్లాట్ నెంబర్ 127 సర్దార్ పటేల్ నగర్ లో జరుగుతుందని తెలియజేసారు. స్త్రీ పురుషులు అందరూ మీ ఆరోగ్య పరి రక్షణ లో భాగంగా స్క్రీనింగ్ చేసుకోవాలని , ఆసక్తి కలవారు ముందుగానే 9346678842 నెంబర్ కు ఫోన్ చేసి టోకెన్ నెంబర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు..

TIMES OF VARTHA (17-10-2025)1_times of varha main (13-2).qxd 10/17/2025 6:06 AM Page 6



# పోషకాహారంపై అవగాహన అవసరం

## నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

## అంగన్వాడీ పిల్లలను తమ బిడ్డలుగా చూసుకోవాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్‌జిల్లా ప్రతినిధి

జిల్లాలో పోషకాహార ప్రదాన్యత పై అవగాహన కల్పించాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.అంగన్వాడీ పిల్లలను తమ బిడ్డలుగా చూసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.జిల్లాలో పోషణ మాసం ముగింపు వేడుకలు గురువారం పట్టణం లోని దివ్య గార్డెన్స్ లో ఘనంగా జరిగాయి. మాతా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు చేపట్టిన పోషణ మాసం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమన్నారు. ఇది ఒక్క నెల కార్యక్రమంగా కాకుండా, ప్రజల్లో నిరంతరం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన పెంచేలా చర్యలు కొనసాగించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందుతోందని భరోసా కల్పించాలని అన్నారు. ప్రతి చిన్నారి అంగన్వాడీలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత నెల 17వ తేదీ నుంచి నేటివరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాల నివారణపై విస్తృత అవగాహన కల్పించామన్నారు. జిల్లాలోని 931 అంగన్వాడీల్లో ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారం అందిస్తోందని, వైద్యారోగ్య శాఖ సహకారంతో గర్భిణీ స్త్రీలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించే చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని, బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే భవిష్యత్తులో పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగి, దేశ నిర్మాణానికి తోడ్పడతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు, సిబ్బందిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీల్లో వందశాతం పిల్లలకు పోషకాహారం అందుతోందని, శాఖకు సంబంధించిన సూచికల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సూచికల్లో మెరుగైన స్థానాన్ని నిలబెట్టేలా కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు పండ్లు, సారెలు పంపిణీ చేసి సామూహిక సీమంతం నిర్వహించగా, చిన్నారులకు అన్నప్రాసన జరిపారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు పోషకాహార స్టాళ్లను పరిశీలించి, టీచర్ల సృజనాత్మకతను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, డిఆర్డీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సీడీపీవోలు, సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మిత్రులకు ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత మందుల సామెల్ చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమిపూజ కార్యక్రమం జరగనున్నట్లు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేపు శుక్రవారం (అక్టోబర్ 17) తిరుమలగిరి మండలం తొండ గ్రామం లో భూమిపూజ కార్యక్రమం జరుగనుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువనేతలు, మహిళా నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, NSUI, INTUC నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోడుసు లింగయ్య, పీసీసీ వైస్ చైర్మన్ ఇంద్రాసేన రెడ్డి, వెంకటబిక్షం, భయ్యం వెంకన్న, రాంరెడ్డి, దశరథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్, వెంకన్న, సందీప్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

## రైతులు ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దు

## తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

## పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

నూతనకల్ మండలంలోని నూతనకల్,యడవెల్లి,తాళ్ల సింగారం,చిల్పకుంట్ల, యల్కపల్లి, ఎర్రపహడ్, ర్యనపల్లి,అలుగునూరు, గ్రామలలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఏపీడి సురేష్,ఏపీఎం వెంకట్ రెడ్డి, సీసీ సునీత, మార్కెట్ డైరెక్టర్లు బత్తుల నాగమల్లు, జటంగి లింగయ్య గ్రామ శాఖ అధ్యక్షులు బంటు క్రాంతి, పాండవుల లింగయ్య,పల్స లింగయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాణాల సుదర్శన్ రెడ్డి,చురకంటి చంద్రారెడ్డి, గూగులోత్ కృష్ణ నాయక్,కొల్లు జనార్దన్ రెడ్డి, లింగాల వెంకన్న గౌడ్, అనంతుల నాగలింగం, ఇరుగు శ్రీరాములు,జటంగి గణేష్ యాదవ్, దయాకర్ రెడ్డి, అయోధ్య, లింగారెడ్డి, సైరెడ్డి మధుసుదన్ రెడ్డి, ఏలిపెద్ది రవి,పిల్లలమర్రి అశోక్,అధికారులు, రైతులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో కొత్తగూడెం గ్రామ రైతు వేదికలో సిడిపిఓ శ్రీజ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసంలో సూర్యాపేట జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, ఎమ్మార్వో దయానందం,డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారంతోనే మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే ఆహారం లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి మహిళలకు పిల్లలకు పెట్టడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అందుకే అంగన్వాడిలో అందించే మెనూ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రసరణ, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మగ్గిడి విద్యార్థినిలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎన్నికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధు తెలిపారు. ఈనెల 18 నుంచి 20 వరకు మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ లో జరుగుతున్న 69వ రాష్ట్రస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలకు మగిడి పాఠశాల విద్యార్థి నిలు స్పందన, విజ్ఞత ప్రాతినిధ్యం వహించ నున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత వారిని అభినందించారు. పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం హర్షించదగ్గ విషయమని, విద్యార్థులను క్రీడల్లో తీర్చి దిద్దుతున్న పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మధును ప్రత్యేకంగా అభినందించారు.

# అండర్-19 నెట్ బాల్

# జిల్లా జట్ల ప్రాబబుల్స్ పూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల అండర్ - 19 బాల బాలికల జిల్లా జట్టు కోసం ప్రాబబుల్స్ ఎంపిక ప్రక్రియ పూర్తయింది. ఈ ఎంపికలు సారంగాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఇందులో ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలలో చదువుతున్న బాలబాలికలు పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రాబబుల్స్ కు ఎంపిక చేసినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆర్. కృష్ణంరాజు తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన బాలికల విభాగంలో డి. అనుప్రియ, ఎన్. సింధు, డి. ప్రతిభ, కె. సరు, బి. అక్షయ, యు. శృతి, ఏ. రక్షిత, ఎం. ప్రణీత, సి. హెచ్. పురందరేశ్వరి, యు. సంకీర్తన, కె. కీర్తన, పి. రక్షిత, బి. సింధు, డి. బాణవి, పి. అలేఖ్య ఉన్నారు. బాలుర విభాగంలో జాన్ ప్రభాస్, ఐ. అజయ్ కుమార్, కె. అరవింద్, పి. దేవేందర్, డి. అభ్యుదయ, డి. సాయి కుమార్, టి. మహేష్, హెచ్. నివర్తి, డి. రాహుల్, ఎం. నవనీత్, ఎం. డి. ముబాసిర్, ఎస్. అభిలాష్, వి. నిఖిల్, శివకాంత్ ప్రాబబుల్స్ కు ఎంపిక చేశారు. ప్రబబుల్స్ కు ఎంపికైన వారికి సన్నద్ధ శిబిరాన్ని నిర్వహించి తుది జట్టును ఖరారు చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు వివరించారు. ఈ ఎంపిక ఫిజికల్ డైరెక్టర్లు వెంకటేశ్వర రావు, గంగాధర్, కృష్ణంరాజు నిర్ణేతలుగా వ్యవహరించారు.



# అలై బలైలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు

## అన్ని రంగాలవారినీ ఆహ్వానించి సత్కరించడం అభినందనీయం...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం ఆత్మగౌరవ భవనంలో మాధవరం కృష్ణారావు ని శాలువతో ఘనంగా సన్మానించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఎరుకల కులస్తుల కోసం ఆత్మగౌరవ భవనం నిర్మించుకునేందుకు భూమిని కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి సహకారం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. అలై బలై వంటి కార్యక్రమాలతో అన్ని రంగాలవారినీ ఆహ్వానించి సత్కరించడం అభినంద నీయమని మాధవరం కృష్ణారావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

## మడ్డి అంజిబాబు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో 4 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ తుంగతుర్తి పట్టణం కేంద్రంలో ఈనెల అక్టోబర్ 27న 500 వందల మంది గీత కార్మికులతో ప్రదర్శన చేసి సభ నిర్వహిస్తామని దీనికి జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు ప్రముఖులు హాజరవుతారని వీటిని జయప్రదం చేయాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో పరిశీలించి స్వయం పోషకంగా బతుకుతున్న లక్షలాదిమంది గీత కార్మికుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ప్రణాళిక రూపొందించలేదని మడ్డి అంజిబాబు ఆవేదన వ్యక్తం చేశారు.కల్లుగీత సొసైటీలను బలోపేతం చేయాలని అన్నారు. వృత్తిలో ఉపాధి మెరుగుపడాలంటే చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, మార్కెట్ సౌకర్యం కల్పించాలని అందుకు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు..వీటి అమలుకు బలమైన ఉద్యమాలు నిర్మించేందుకు మహాసభలో రూపకల్పన చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని అన్నారు. ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా 2 కోట్ల 40 లక్షలు 30 వేలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర మహాసభలలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి ఆర్థిక, సామాజిక, సంస్కృతిక రంగాలలో అభివృద్ధి సాధించేందుకు తగిన ప్రణాళిక రూపొంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల కృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు ఆకుల రమేష్, యమగాని ఐలయ్య, మద్దిరాల మండల కార్యదర్శి అనంతుల చంద్రయ్య,తుంగతుర్తి మండల అధ్యక్షులు మద్దెల నరసయ్య, చిర్ర నరేష్, గౌరవ అధ్యక్షులు పులుసు వెంకటనారాయణ, తునికి సాయిలు, జలగం అచ్చయ్య, జలగం అంజయ్య, గుండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (17-10-2025)1_times of varha main (13-2).qxd 10/17/2025 6:06 AM Page 7



# పేదల కలల్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి



**పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంటి కలను సాకారం చేస్తాం**

**అర్హులైన ప్రతి పేదవారికి విడుతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం**

**పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క**

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీ కి చెందిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని మంత్రి సీతక్క అన్నారు పేదల బాగోగుల పట్ల శ్రద్ధచూపడం అందులో భాగమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే కాంగ్రెస్ గుర్తుకు వస్తోంది. పేద ప్రజల కలల ఇళ్ల రూపంలో ప్రతిబింబించడానికి ఈ పథకం దోహదపడిందిఅని మంత్రి సీతక్క వివరించారు. ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు%-%కూలీలకు అండగా నిలుస్తోందని మంత్రి సీతక్క అన్నారు రైతును "రాజు"గా చూడాలనే సంకల్పంతోనే సన్నవరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. తొమ్మిది నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం, మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.అలాగే, 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, 17 లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వమే విజయవంతంగా అమలు చేసిందని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడెద్దుల్లా సమపాళ్లలో ముందుకు వెళ్తున్నాయి అని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం కమిషన్‌ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదల గౌరవప్రదమైన జీవనానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా రవి..

**అన్యాయం జరిగిన కార్మిక డ్రైవర్ కి న్యాయం..**

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి.**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

మేడ్చల్ నియోజకవర్గం కలకల్ ఇండస్ట్రీ ఏరియాలో "ఎంపిఎల్ స్టీల్" కంపెనీ లో బాచి అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో క్రేన్ డ్రైవర్ గా పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ఎంపిఎల్ స్టీల్ కంపెనీ లో పనిచేస్తున్న డ్రైవర్ బాచి మానేశారు.ఈ నేపథ్యంలో బాచి డ్రైవర్ కి ఆగస్టు నెల వేతనం, 24000/- వేల రూపాయలు రావాల్సి ఉండగాపలుమార్లు కంపెనీ యాజమాన్యంను ఎన్నిసార్లు అడిగినా బాచి పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోలేదు, ఎన్నిసార్లు అడిగినా యజమాన్యం పట్టించు కోలేదు, విసుగు చెందిన డ్రైవర్ బాచి కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారో, తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని, కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "యంపిఎల్ స్టీల్ కంపెనీ" వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఆగస్టు నెల వేత్తనం మొత్తం 24000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు డ్రైవర్ బాచి మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు...

# ఫైరింగ్ రేంజ్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**డి.వి. శ్రీనివాసరావు**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

నార్సింగి పోలీస్ స్టేషన్ తనిఖీ పూర్తి చేసిన అనంతరం, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ నార్సింగి గ్రామ శివారులో ఉన్న ఫైరింగ్ రేంజ్‌ను కూడా పరిశీలించారు.ఫైరింగ్ రేంజ్‌లో ఉన్న సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, ఫైరింగ్ రేంజ్ స్థితి గురించి వివరంగా తెలుసుకుని, సిబ్బంది శిక్షణా ప్రమాణాలను సమీక్షించారు.అవసరమైన అప్‌గ్రేడేషన్, భద్రతా ప్రమాణాల మెరుగుదల మరియు శిక్షణా కు కావాల్సిన సదుపాయాల పై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా నిజాంపేట్, నార్సింగి, పోలీస్ స్టేషన్‌ను ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పీ

**డి.వి. శ్రీనివాస రావు,**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, నిజంపేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డులు పరిశీలించారు.సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి వాటిని సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని, స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ. సృజన గారికి సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులకు తాము కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో, యువతతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు.స్టేషన్ పరిధిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీలను తరచూ చెక్ చేసి ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అనుమానితులను పాపిలోన్ డివైస్ ద్వారా చెక్ చేయాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు జరిగే ప్రాంతాలను హాట్ స్పాట్స్గా గుర్తించి నిఘా కట్టుదిట్టం చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేయాలని సూచించారు.స్టేషన్ రికార్డులైన పార్ట్ 1%-%5 పెండింగ్ లేకుండా చూసుకోవాలని, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సైబర్ నేరాల నివారణకు స్కూల్స్, కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని, డయల్-100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలని ఆదేశించారు.ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చిన 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, హ్యూమ్స్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐ రాడ్ దర్పణ్, సెయిర్, సైబర్ క్రైమ్ టూల్స్, సీడీర్, సెయిర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో వినియోగించాలని సిబ్బందికి ఆదేశించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ విధులు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది యొక్క పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకుని, ఉన్నత చదువులు చదివిస్తున్న సిబ్బందిని అభినంది ంచారు. విదుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా తాను అందు బాటులో ఉంటానని తెలిపారు.ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ శ్రీ నరేందర్ గౌడ్ రామాయంపేట్ సీఐ శ్రీ వెంకట రాజా గౌడ్ , ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి.పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడద్దు..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నగర్ కాలనీ లో కొంతమేర పెండింగ్ ఉన్న సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, నవీన్, సురేష్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. స్థానిక వెనుకబడిన బాలికల కళాశాల వసతి గృహంలో రొమ్ము క్యాన్సర్ వ్యాధి పై నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ పానస అరవింద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇది సహజంగా వంశపారం పర్యంగా గాని, జన్యుపరంగా గాని, హార్మోన్స్ లోపం వల్ల గాని, రొమ్ము భాగంలో కణాలు నియంత్రణ లేకుండా విపరీతంగా పెరగడం వల్ల గాని వస్తుందన్నారు. రొమ్ము క్యాన్సర్ ను గుర్తించే విధానం రొమ్ములో నొప్పి రావడం, రొమ్ము పరిమాణంలో మార్పు రావడం, రొమ్ములో కణాలు విపరీతంగా పెరగడం రొమ్ము నుంచి రక్తం కారడం లాంటిది జరిగితే వెంటనే వైద్యుని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పాకాల నరసింహారావు, క్లబ్ సెక్రెటరీ గంజి రమేష్, ప్రాజెక్టు చైర్మన్ చంద్రశేఖర్, హాస్టల్ అవార్డెన్ అంజుమ్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాపన్నపేట్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

**-నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి**

**-ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి**

**-నిర్మాణాల పురోగతి ని ఆన్లైన్ లో వెంటనే నమోదు చేయాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచిన పల్లి గ్రామంలోని ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించినకలెక్టర్ రాహుల్ రాజ్ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలని,దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబందించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు గురువారం పాపన్నపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని... ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకి తెలిపారు తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని...కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు .కొనుగోలు కేంద్రలాలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే... తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను , గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.నాణ్యతగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని జిల్లా కలెక్టర్ అధికార ఆదేశించారు. పొడిచిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న వారికి బిల్లులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మల్లోజుల బాటలో..ఆశన్న

- 30 ఏళ్ల ప్రస్థానానికి పులిస్టాప్
- లొంగుబాటలో మరో బడా లీడర్ ఆశన్న

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా



వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు తక్కలపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న లొంగిపోనున్నట్లు మీడియా కథనాల ద్వారా ప్రచారం జరుగుతుంది. తన 40 ఏళ్ల అజ్ఞాత జీవితానికి స్వస్తి పలికి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ఆయన నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అగ్రవర్ణం, ఉన్నత కుటుంబంలో జన్మించి, అన్నింటినీ త్యాగం చేసి ప్రజల పక్షాన పోరు చేసేందుకు అప్పటి పీపుల్స్ వార్ పార్టీ లో 1990 లో చేరి 1999లో హైదరాబాద్ యాక్సిడెంట్ టీం లో 2010లో సిపిఐ మావోయిస్టు సెంట్రల్ కమిటీలో సభ్యుడుగా ఎన్నికయ్యారు. ప్రాథమిక సభ్యుడి నుండి సెంట్రల్ కమిటీ వరకు అంచలంచెలుగా ఎదిగారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కంగారులో భాగంగా మావోయిస్టు అగ్రనాయకత్వం సైతం తుడిచిపెట్టుకుపోతున్న క్రమంలో మల్లోజుల వేణుగోపాలకు సన్నిహితంగా ఉన్న ఆశన్న ఆయన బాటలోనే పోలీసుల ఎదుట లొంగిపోనున్నట్లు సమాచారం. వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ పోలోని పల్లె గ్రామంలో తక్కలపల్లి బిక్షపతిరావు సరోజన దంపతులకు జన్మించిన వాసుదేవరావు విద్యాభ్యాసం లక్ష్మీదేవి పేట లో పూర్తిచేసుకుని, కాజీపేటలోని సెంటు గాబ్రియల్ స్కూల్లో టెన్త్ వరకు చదువుకున్నారు. ఆ తర్వాత భువనగిరిలో పాలిటెక్నిక్ చదివేందుకు వెళ్లి, 1980 లో ములుగు ప్రాంతంలో పీపుల్స్ వారి పార్టీలో దలకమండర్ గా పనిచేసిన శేషన్న భారత క్కలు నల్గొండ జిల్లా ఆలేరు దలకమండర్ గా బదిలీ కావడంతో తక్కలపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్నకు వారితో పరిచయాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో పీపుల్స్ వార్ సిద్ధాంతాలకు ఆకర్షితులైన ఆశన్న ఆ పార్టీలో చేరి వరంగల్ ,ధర్మసాగర్ ఏరియా లో పనిచేశారు. పీపుల్స్ ఫర్ పార్టీలో అంచెలంచెలుగా దలసభ్యులు నుండి కేంద్ర కమిటీ వరకు ఆశన్న ఎదిగారు. తెలుగుదేశం పార్టీ హయాంలో హెూం మంత్రిగా పనిచేసిన ఎలిమినేటి మాధవరెడ్డి బ్లాస్టింగ్ లో, హైదరాబాదులో పోలీసు అధికారి ఉమేష్ చంద్ర హత్య, అలిపిరిలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్లాస్టింగ్ లో కీలక సూత్రధారిగా ఆశన్న ఉన్నాడు. కాగా ఆశన్నకు ఒక సోదరి ఒక తమ్ముడు ఉన్నారు. ఆశన్న తమ్ముడు రైల్వే శాఖలో పనిచేస్తున్నారు.

## మడికొండ రమేష్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా



ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులుగూడం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మడికొండ రమేష్ కు ఇటీవల కాలంలో గుండె సంబంధించిన వ్యాధి రావడంతో స్టంట్ వేయించుకోవడం జరిగింది.ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు ఈరోజు పరామర్శించి రమేష్ కు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా కాకులమర్రి లక్ష్మణ్ బాబు బిఆర్ఎస్ అండగా ఉంటుందని కాకులమర్రి ప్రదీప్ రావు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలోములుగు జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య, గోవిందరావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయకులు,ఎక్స్ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్ర నాయక్, మాజీ ఎంపిటిసి వెలిశాల సరూప, లకావత్ చందులాల్, దిడ్డి మోహన్ రావు, రాజు, చందర్, చందర్, రాజు, మాలోత్ రవికుమార్,చిట్టి మల్ల సమ్మయ్య, తాడూరి రఘు, యలవర్తి శ్రీనివాసరావు, గాదేశ్రీనివాస చారి, కుమ్మరి చంద్రబాబు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను..

తపాల శాఖ ద్వారా అందించాలి.

రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి.



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి లిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీ వో లు, మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ లు పాల్గొన్నారు

## దశదిన కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి, బడే నాగజ్యోతి



ములుగు, అక్టోబరు 16, టైమ్స్ ఆఫ్ వార్త :

తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన కట్ల సారయ్య( టీచర్) తండ్రి కట్ల శేంబయ్య అనారోగ్యంతో మృతి చెందినారు, బడే నాగ జ్యోతి వారి స్వగృహానికి వెళ్లి దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మండల ఉపాధ్యక్షులు చల్ల రజినీకర్ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జిల్లా నాయకులు ఎట్టి జగదీష్, మాజీ సర్పంచ్ లు గడ్డం అరుణ, చిడం బాబురావు, గుర్రం సమ్మిరెడ్డి, సిద్దబోయిన శివరాజ్, మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి అశోక్, తాడ్వాయి మాజీ ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్, సీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, గోపాలపురం సతీష్ చారి, మొక్క భాస్కర్, నేలటూరి కాళిదాస్,నేలటూరి సతీష్, పబ్బోజు రాజు,గ్రామకమిటి అధ్యక్షులు గజ్జెల మహేష్,గజ్జెల సమ్మయ్య, యూత్ నాయకులు సంకె ప్రణయ్, ప్రసాద్ చారి,పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై సీసీఎస్ టీం మెరుపు దాడి

పోలీసుల అదుపులో 9 మంది, రూ.49,250ల నగదు స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో సీసీఎస్ సీఐ లు సురేష్, సాయి నాథ్, ఎస్సై గోవింద్ సిబ్బందితో కలిసి మెరుపు దాడి నిర్వహించారు. ఇందులో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగస్థాన్ -1, లక్ష్మి నరసింహ అపార్ట్మెంట్ లో పేకాట స్థావరం పై రైడ్ చేసి 9 మంది పేకాట రాయుళ్ళను, 9 సెల్ ఫోన్లు, రూ.49,250ల నగదును స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కు అప్పగించారు.

# పారదర్శక రెవిన్యూ పాలనే లక్ష్యంగా పని చేయాలి

గ్రామ పాలన అధికారులు సాదా బైనామా ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలి.

అదనపు జిల్లా కలెక్టర్ నగేష్.

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి.



చేగుంట మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదనపు కలెక్టర్ నగేష్ తహసీల్దార్క్షార్యాలయంలో సమావేశ నిర్వహించి గ్రామ పాలన అధికారుల పనితీరు, ముఖ్యంగా గ్రామ పాలనాధికారులు సాదా బై నామ ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలని, తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు,అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యాలయ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై పరిష్కారానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోడ్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని , అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , శివ ప్రసాద్,ఆర్.ఐ సంతోష్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా.. రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ షార్ట్ ఫిల్మ్ పోటీలు

జిల్లా ఎస్పీడి.వి. శ్రీనివాసరావు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను పురస్క రించుకొని, మెదక్ జిల్లా పరిధిలోని ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వివరాలను వెల్లడి స్తూ ు పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించు కునే పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను ప్రతిబింబించే విధంగా రూపొందించిన తాజా మూడు (3) ఫోటోలు లేదా మూడు నిమిషాల లోపు నిడివి గల షార్ట్ ఫిల్మ్ పోటీల కోసం సమర్పించవచ్చని చెప్పారు.పోటీల్లో పాల్గొనదలచిన వారు 10 8 సైజు ఫోటోలు, వాటి సాఫ్ట్ కాపీలు (పెన్ డ్రైవ్‌లో) మరియు షార్ట్ ఫిల్మ్ (పెన్ డ్రైవ్‌లో) ఈ నెల 23-10-2025 లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని సెక్షన్‌కి అందజేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవలు, అలాగే పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలు ఆధారంగా రూపొందించిన అంశాలను మాత్రమే సమర్పించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం 2025 అక్టోబర్ వరకు తీసిన ఫోటోలు షార్ట్ ఫిల్మ్‌లే ఈ పోటీలకు అర్హమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, తెలిపారు.

## దీపావళి ఆఫర్ల పేరుతో సైబర్ మోసాలకు గురికాకండి

జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి.



దీపావళి పండుగ సందర్భంగా "స్పెషల్ ఆఫర్"ల పేరుతో సైబర్ మోసగాళ్లు సోషల్ మీడియా, వాట్సాప్, ల ద్వారా నకిలీ వెబ్‌సైట్లు, లింకులు పంపి ప్రజలను మోసం చేస్తున్నారు.ఈ లింక్‌ల ద్వారా షాపింగ్ ఆఫర్లు, లాటరీలు, గిఫ్ట్ కూపన్లు వంటి ప్రలోభాలు చూపి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలాంటి ఫేక్ లింక్‌లు లేదా వెబ్‌సైట్లలో మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలు ఇవ్వకూడదని ప్రజలకు జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, ఐపీఎస్ సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీసబ్) నివేదిక ప్రకారం, అక్టోబర్ 1 నుండి తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 390 మంది బాధితులు ఈ రకమైన మోసాలకు గురై రూ. 8.5 కోట్లు కోల్పో యారు. జిల్లా ఎస్పీ సూచనలు: అధికారిక వెబ్‌సైట్లు లేదా యాప్‌ల ద్వారానే షాపింగ్ చేయాలి.సోషల్ మీడియా లింక్‌లు, ఏపీకే ఫైల్‌లు క్లిక్ చేయకూడదు.అధికారిక వెబ్‌సైట్లలో ఉన్న కస్టమర్ కేర్ నంబర్లను మాత్రమే ఉపయోగించాలి.ముందుగా చెల్లింపులు చేయకూడదుబీ సాధ్యమైనంత వరకు "కాష్ ఆన్ డెలివరీ (కోడ్)" విధానాన్ని ఎంచుకోవాలి.సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలి లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలి.

## పాముకాటుతో రైతు మృతి

లక్ష్మీదేవి పేట లో విషాదం



ములుగు, అక్టోబర్ 16, టైమ్స్ అఫ్ వార్త :

పాముకాటుతో లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన కేతిరి సమ్మయ్య (70) అనే రైతు గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఉదయం 10గంటల ప్రాంతంలో లక్ష్మీదేవి పేట శివారు పెద్దమ్మ కుంట సమీపంలో తన వ్యవసాయ భూమిలో వేసిన మొక్కజొన్న కంకులను భార్య ఓదెక్కతో కలిసి కోస్తున్నారు. ఈ క్రమంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమ్మయ్య పాముకాటుకు గురయ్యాడు. సమీపంలో వరి పంటకు మందు పిచికారి చేస్తున్న కుమారుడు రమేష్ కు విషయం చెప్పడంతో వెంటనే అతడిని చికిత్స కోసం 108 అంబులెన్స్ లో ములుగు జిల్లా కేంద్రానికి తరలించారు. అప్పటికే విష ప్రభావంతో సమ్మయ్య మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. సమ్మయ్యకు ఇద్దరు కుమారులు కాగా రెండవ కుమారుడు రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దాని నుంచి తేరుకోక ముందే అందరితో కలిసి మెలిసి ఉండే సమ్మయ్య అనూహ్యంగా పాముకాటుకు గురై మృతి చెందడంతో లక్ష్మీదేవి పేట గ్రామంలో విషాదం నెలకొంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## బంద్ తో బీసీ రిజర్వేషన్ల పెంపునకు మద్దతు కూడగడతాం

ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు బంద్ కు మద్దతు తెలిపి విజయవంతం చేయాలి

బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బంద్ ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపునకు మద్దతు కూడగడతాం అని, బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న బీసీలు తలపెట్టిన బంద్ కు అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాలని బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లను రద్దు చేయించేందుకు అనేకమంది కుట్రలకు పాల్పడుతున్నారని, ఇందుకు కోర్టులను వేదికలుగా చేసుకుంటున్నారని మండి పడ్డారు. బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులను ఎండగట్టి రాష్ట్రంలో రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ల సాధన కోసం బంద్ ను చేపడుతున్నామని, బీసీ రిజర్వేషన్ లు పెంచడం ద్వారా అన్ని కులాలకు రాజకీయ ప్రాతినిథ్యం పెరుగుతుందని, అంతిమంగా రాజ్యాధికారంలో బీసీ లకు జనాభా దామాషా ప్రకారం వాటా దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ, గౌరవ అధ్యక్షుడు కైరంకొండ బాబు, అసోసియేటడ్ అధ్యక్షుడు ఎ. మోహన్, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్, నాయకులు గంగోనె సంజీవ్, చంద్రకాంత్, గంగయ్య, సతీష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
17-10-2025


# గుంజీళ్లు తీయడాన్ని శిక్షగా కాకుండా శిక్షణగా పరిగణించాలి

**గుంజీళ్ళ అంతర్జాతీయ ప్రచారకుడు**

**అందె జీవన్ రావు**

**సూపర్ బ్రెయిన్ యోగ అంశంపై కార్యశాల**



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**
గుంజీళ్లు తీయడాన్ని శిక్షగా కాకుండా మనకు ఎన్నో విధాలుగా ప్రయోజనాలు కలిగించే శిక్షణగా పరిగణించాలని గుంజీళ్ళ అంతర్జాతీయ ప్రచారకుడు అందె జీవన్ రావు అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్యసమాజ్ ఇందూరు చే నిర్వహింపబడే రాధా కృష్ణ ఉన్నత పాఠశాలలో "సూపర్ బ్రెయిన్ యోగా" అనే అంశంపై గుంజీళ్ళ అంతర్జాతీయ ప్రచారకులు అందె జీవన్ రావు కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలలో జీవన్ రావు సూపర్ బ్రెయిన్ యోగ ప్రాముఖ్యతను వివరిస్తూ దీనిని మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా అంతర్జాతీయంగా సాధన చేస్తున్నారని తెలిపారు. సూపర్ బ్రెయిన్ యోగ అనేది గుంజీళ్ళ మెరుగైన విధానమని, క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగ చేయడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని ఆయన అన్నారు. ఆ పరిశోధన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన జ్ఞాపక శక్తి, ఏకాగ్రత, మెరుగైన శ్రద్ధ, సమస్యా పరిష్కారం, అభ్యసనం, గుర్తుంచుకోవడం, సృజనాత్మకత, మానసిక పెరుగుదల, మానసిక సమతుల్యత మొదలైనవి పెంపొంది సమస్యలు, ఆందోళనల నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. యోగ ప్రాముఖ్యత పెరుగుతున్న తరుణంలో సూపర్ బ్రెయిన్ యోగా వలన విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. గుంజీళ్లు తీయడాన్ని శిక్షగా కాకుండా శిక్షణగా పరిగణించాలని ఆయన సూచించారు. బహుళ ప్రయోజనాలు ఉన్న సూపర్ బ్రెయిన్ యోగాను పాఠశాలలో శిక్షణలో భాగంగానే పరిగణించి అమలు చేయడం ద్వారా విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడవచ్చునని అందె జీవన్ రావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించారు. తాను జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో సమర్పించిన పరిశోధనా పత్రాల ప్రతులను ప్రధానోపాధ్యాయురాలు అనితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యసమాజ్ సెక్రటరీ నారాయణ, బోధనా సిబ్బంది అఖిల, స్రవంతి, సృజన పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ విజన్-2047సర్వేలో భాగస్వాములు కావాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్**
తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ విజన్ – 2047" అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. ఈనెల 10న ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14న సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వరకు కొనసాగే విజన్ – 2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, క్యూఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్–2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు. ఈ సర్వేలో పాల్గొనేందుకు http//www.telangana.gov.in/telanganarising అనే లింక్ ద్వారా పాల్గొనాలని సూచించారు.

# ఇందిరా మహిళా శక్తి మొబైల్ ఫిష్ వ్యాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ రూరల్**



ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగంగా మొబైల్ ఫిష్ వ్యాన్ ను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం నగరంలోని గుపన్ పల్లి బైపాస్ రోడ్డులో గల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.., జిల్లా ఫిషరీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్మిట్ చేసి, దుబ్బాక గంగమని పేరును డీ ఆర్ డీ ఓ ద్వారా పంపించిందని తెలుపుతూ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. సంచార చేపల విక్రయ వాహనం రూ.6 లక్షల సబ్సిడీతో, 4 శాతం వడ్డీతో సంఘం నుంచి రుణం అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. వివిధ రకాల చేపల ఆధారంగా స్నాక్స్ ఐటమ్స్ తయారీపై శిక్షణ కూడా ఇవ్వబడిందని చెప్పారు. చేపల ఆధారిత ఉత్పత్తుల విక్రయం ద్వారా మహిళలకు స్థిరమైన జీవనోపాధి లభిస్తుందని అన్నారు. చేపలు తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సంపద పథకం ద్వారా మత్సకారుల కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, కాంగ్రెస్ నాయకులు రమేష్, శ్రీనివాస్, కుమార్ రెడ్డి, డీ ఆర్ డీ ఏ సిబ్బంది, ఇందిరా మహిళా శక్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌ను గాలి కుంటు వ్యాధి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి..

**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**



నిజామాబాద్ జిల్లాను గాలి కుంటు వ్యాధి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన ఎడపల్లి మండలంలో కొనసాగుతున్న ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ...జిల్లాలోని అన్ని మండలాల్లో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశువులకు టీకాలు వేసే కార్యక్రమం చురుకుగా సాగుతోందని వెల్లడించారు. జిల్లాలో మొత్తం రెండు లక్షల ఇరవై వేల పశువులకు టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. రైతులు తమ పశు సంపదను ఈ వ్యాధి నుండి కాపాడుకోవడానికి, తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఆయన కోరారు.ఇది పశు సంపదను పరిరక్షించుకోవడానికి చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.ఎడపల్లి గ్రామంలో ఒక్కరోజే 382 పశువులకు టీకాలు వేసినట్లు అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వెటర్నరీ డాక్టర్ ప్రదీప్,వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఆర్టీసీ బస్సు నడపాలి

**పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నుంచి బోర్గాం, మోపాల్, కులాస్ పూర్, ముల్లంగి, నుంచి ఘన్ పూర్ వరకు ఆర్టీసీ బస్సు నడపాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి రీజినల్ మేనేజర్ టి. జోష్నకు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నిజామాబాద్ నుంచి మోపాల్, కులాస్ పూర్, కులాస్ పూర్ తండా, ముల్లంగి నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు డిచ్ పల్లి మండలం ఘన్ పూర్ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్నారని, నిజామాబాద్ నుంచి వచ్చే బస్సు ముల్లంగి వరకే నడుపుతున్నారని, ముల్లంగి నుంచి జూనియర్ కళాశాల వరకు రెండు కిలోమీటర్ల పైగా నడిచి వెళ్తున్న విద్యార్థులు ఉదయం పూట క్లాసులు కోల్పోతున్నారని, అదనపు ఆర్థిక భారం విద్యార్థులు భరిస్తున్నారని అన్నారు. సాయంత్రం వేళల్లోనూ ముల్లంగి వరకు నడిచి వెళ్తున్నారని, అమ్మాయిలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గతంలో ఎన్ని సార్లు విన్నవించినా విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలేదని, కావున ముల్లంగి వరకే కాకుండా ఉదయం సాయంత్రం ఘన్పూర్ జూనియర్ కళాశాల వరకు వరకు ఆర్టీసీ బస్సు నడపాలని డిమాండ్ చేశారు. దీనికి రీజినల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నగర నాయకులు సాయికిరణ్, ప్రసాద్, ప్రసాద్, ఇస్మాయిల్, పవన్, వినీల్, శ్రవణ్, యశ్వంత్, సాయి కుమార్, రోహన్, భాను, చంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించేవరకు వెనకడుగు వేసేది లేదు


**బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు నరాల సుధాకర్**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించేవరకు వెనకడుగు వేసేది లేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు నరాల సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం నందిపేట మండలంలో జిల్లా బీసీ నాయకులు నందిపేట బిసి నాయకులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ నెల జస్టిస్ ఫర్ బంద్ పేరుతో రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపులో భాగంగా వివిధ కుల సంఘాలను వర్తక సంఘాలను, బిసి కుల సంఘాలను, నందిపేట మండలంలో రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ నాయకులను కలిశారు. ఈ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని నిర్ణయం చేసిన తర్వాత కొందరు అగ్రవర్ణాల దురాహంకారులు కేసు వేయడంతో ఆ రిజర్వేషన్లకు అడ్డుకట్టబడడంతో దానికి నిరసనగా ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్త బందుకు రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని ప్రతి కుల సంఘాలను ప్రతి వర్తక సంఘాలను వివిధ సంఘాలను కలుస్తూ వారి సహకారం కోసం బందును విజయవంతరం చేయాలని నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు విన్నవించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు సాధించేవరకు వెనకడుగు వేయమని అన్నారు. బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాల్సిందేనని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు అన్నారు. నందిపేట్ మండల నాయకులు లింగం, సాయన్న, మచ్చర్ల సాగర్, రాజశేఖర్, శేఖర్, రమేష్, శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ బందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో దాదాపు 1100 రోజులు నిరవధిక రిలే నిరాహార దీక్ష చేసి రాష్ట్రంలోనే ముందున్న మండలం నందిపేట మండలం అని వారు గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని నందిపేట నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు దర్శనం దేవేందర్, శంకర్, బగ్గలి అజయ్, బసవసాయి, చంద్రకాంత్, బాలన్న, దారం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిరాజ్ కళాశాలలో "క్యాంపస్ ఎకో బజార్ - 2025, స్వదేశీ దీపావళి" కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో గురువారం "ఏకో క్లబ్" ఆధ్వర్యంలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్, పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో "క్యాంపస్ ఎకో బజార్ – 2025, స్వదేశీ దీపావళి" కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రకాల ఆరోగ్యకారణమైన ఆహార పదార్థాలు స్వయంగా తయారు చేసి, కొత్త రుచులను పరిచయం చేశారని, ప్లాస్టిక్ రహితంగా, పర్యావరణానికి అనుకూలమైన వస్తువులను ప్రచారం చేయడం నిమిత్తంగా తక్కువ ధరలకు అమ్మకానికి స్టాల్స్ ఏర్పాటు చేశారని వివరించారు. దీనివల్ల విద్యార్థులకు వస్తువుల అమ్మకం, మార్కెటింగ్ ప్రణాళిక, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు, స్టాళ్ల ఏర్పాటు, సుంద రీకరణ, పర్యావరణ స్నేహ పూర్వక ఉత్పత్తులు, సేవలను ప్రచారంచేయడానికి ఈ కార్యక్రమం ఉప యోగపడుతుందని వివరించారు. ఎకో క్లబ్ సమన్వయకర్త టి. నరేశ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ,నైపుణ్యాలు చూపిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం, కళాశాల జిల్లా ఎకో క్లబ్ సమన్వయకర్త, అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ రాజేష్, పి.ఆర్.ఓ దండు స్వామి, అధ్యాపకులు వినయ్ కుమార్, రామస్వామి, జయప్రసాద్, వేణుగోపాల్, రమేష్ గౌడ్, ఎకో క్లబ్ సభ్యులు, రాహుల్, తాబ్సం, మోబినోద్దీన్, బాలామణి, సుమన్, రజిత, రంజిత్, ప్రియాంక, భోజదాస్, ఏ.ఓ. రామ్ కిషన్, సూరిండెంట్ ఉదయ భాస్కర్, కార్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 18న బిసి రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

**బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ పిలుపు**

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ చేర్చాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 18న బిసి రాష్ట్ర బంద్ కు మద్దతుగా బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి పాల్గొంటుదని రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్ అమలు చేయడానికి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని బిసి కులాల ప్రజలు బిజెపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు 18న బిసి రాష్ట్ర బంద్ లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ చేర్చే భాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదేనని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్లను ప్రకటించినప్పుడు అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పుడు 9వ జీవో పై హైకోర్టు స్టే ఇవ్వడంతో మాట మార్చి మొత్తం నెపం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నించడం భావ్యం కాదన్నారు. బిసి రాష్ట్ర బంద్ కు ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీల ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత, జిల్లా ప్రధాన కార్యదర్శి యాటల అనిల్ కుమార్, జిల్లా కమిటి సభ్యులు టి. సంజయ్, మంగేష్ కాంబ్లె, నిజామాబాద్ నగర నాయకులు గజానంద్, కె. శీను, ఎం. అనిల్, రేఖా, శాంతాబా, మౌనిక, సమాంత పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 17-10-2025


# ప్రజా పాలన పేరుతో కార్మికుల పొట్ట కొట్టొద్దు

### తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మికుల పొట్టగోట్టొద్దని, ఇందిరమ్మ రాజ్యంలో కార్మికులకు ఒరిగిందేమీ లేదని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) నిజామాబాద్ జిల్లా 11 మహాసభ సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. మహాసభ ప్రారంభం సూచికగా సిఐటియు పథకావిష్కరణలు గ్రామపంచాయతీ వర్కర్స్ సీనియర్ నాయకురాలు రాధా జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభకు సాగర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, వైకుంఠధామాలు, పల్లె పకృతి వనాల నిర్వహణతో పాటు పల్స్ పోలియో, ఓటరు నమోదు, ఎన్నికల నిర్వహణ లాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పనులు చేస్తున్నారన్నారు. ప్రజలకు కరోనా, డెంగ్యూ, మలేరియా లాంటి అంటువ్యాధులు ప్రభలినా, ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిరంతరం సేవలంది స్తున్నారన్నారు. అటువంటి కార్మికుల సంక్షేమాన్ని




ప్రభుత్వాలు గాలికొదిలేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అట్టడుగు పంచాయతీ సిబ్బందికి మా యూనియన్ అండగా నిలబడి అనేక ఆందోళనా, పోరాటాలు, సమ్మెలు చేసి అనేక హక్కులను సాధించి పెట్టిందన్నారు. ఐనా వారు మరెన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి నష్టదాయకమైనా, పని భారాన్ని పెంచి వారిని బానిసలుగా మార్చే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, జీవో నెం.51 సవరణ, కేటగిరీలను కొనసాగించడం, వేతనాలను 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకరావడం, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, అర్హత కల్గిన వారికి ప్రమోషన్లు ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్, ఇన్సూరెన్సు సౌకర్యం, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు, కారోబార్, బిల్ కలెక్టర్లు, స్పెషల్ స్టేటస్ ఇలాంటి అనేక సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, గ్రామపంచాయతీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్, సౌహార్ద సందేశం వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ప లింగం, గ్రామపంచాయతీ నాయకులు సాగర్, రాజేశ్వరి, రాజేష్, లింగం, చిన్న లాలు, పద్మ, శిల్ప, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ ఏర్పాట్ల పై సమావేశం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవం ఈ నెల 29న ఏర్పాటు చేయ్యాలని కార్యవర్గం నిర్ణయించింది. సంస్థ నిరంతరం చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లోకి, యువతలోకి తీసుకెళ్ళడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు అన్నారు. తమ సంస్థ 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సేవా సంస్థగా అందరి ఆదరాభిమానాలు సంపాదించుకుందని అన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో తమ సంస్థ అనుసంధానం నిరంతరం సమాజం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, ప్రధాన కార్యదర్శి వాలా బాలకిషన్, ఈ.సి మెంబెర్స్ యం.వి సుజాత రెడ్డి, చందా జగన్ మోహన్, ప్రశాంత్, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఓటర్లకు సకాలంలో గుర్తింపు కార్డులు

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి ఇతర అధికారులతో కలిసి సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఈ ఓ మాట్లాడుతూ.., నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను చేరవేయాలని సూచించారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, ఏ ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా కేంద్రం అడ్డుకుంటుంది



18న జరిగే బందును జయప్రదం చేయాలని సిపిఎం పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా కేంద్రం అడ్డుకుంటుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు ఆరోపించారు. జిల్లా బీసీ జేఏసీ నాయకులు సిపిఎం పార్టీ కార్యాలయానికి వచ్చి 18న జరిగే బంధుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జరపాలని డిమాండ్ కు సిపిఎం పార్టీ సంపూర్ణంగా మద్దతును ప్రకటిస్తున్నదని, అయితే ఈ డిమాండ్ తో రాష్ట్ర అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించకుండా నిర్లక్ష్యం చేయటం సరైనది కాదని అన్నారు. బిజెపి కపట ప్రేమను ప్రదర్శిస్తున్నదని, అందువల్ల బీసీ సమాజం అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు. బిజెపి పార్లమెంట్ సభ్యులు ద్వందో వైఖరి అవలంబిస్తున్నారని రాష్ట్రంలో బిజెపి రిజర్వేషన్లకు అనుకూలంగా మాట్లాడుతూ ప్రభుత్వం పైన మాత్రం బాధ్యత లేదన్నట్టుగా ఉంటున్నారని రాష్ట్రం నుంచి ఎన్నికైన కేంద్ర మంత్రులు కూడా నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించకుండా అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం పైన చేసి ఒత్తిడి తేవాలని, అందుకు సిపిఎం పార్టీ కలిసి వస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం ఈనెల 18న జరిగే రాష్ట్రవ్యాప్త బందును జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించి బందును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నాగన్న, జిల్లా కమిటీ సభ్యులు జంగం గంగాధర్, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ లక్ష్మీనారాయణ, నరసయ్య, నాయకులు నాగరాజ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మదన్ పల్లిలో పశువులకు గాలికుంటు నివారణటీకాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండలం మదన్ పల్లి గ్రామంలో, పశువులకు ఉచితగాలికుంటూ నివారణ టీకాలకార్యక్రమం నిర్వాహంచారు. పశువర్ధక మరియు పశు వైద్య ఆధ్వర్యములో,మాక్లూర్ మండల పశు వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ దేష్పాండే, మరియు డాక్టర్ ఉమామ సాహెర్, వారి శిబ్బందితోకలిసి పశువులు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ, పశువులకలిగిన రైతులు, సంవత్సరానికి 2 సార్లు ఈ నివారణ టీకాలుపశులకు వేయించాలని అన్నారు. ఈ వ్యాధిసోకడం వలన పశువులు నిరసించి ఉత్పాదకశక్తి తగ్గి,పునరుత్పత్తి సామార్థ్యం తగ్గుతుందని రైతులకు తెలియ జేశారు. కార్యక్రమంలో వీరితోపాటు టి. వినితవియల్ఓ,ఆర్.కల్యాణి జెవిఓ,అహ్మద్ పాషా విఎ, అలాగే శ్యామల,గంగాధర్, పుష్ప, సికిందర్ గోపాలామిత్రులు సుదీర్, తదితరులు పాల్గొన్నారు

# నిజామాబాద్ ఆర్టీసీ కార్గో విభాగంలో వేలం రేట్లపై 50% తగ్గింపు

### ఈనెల 18న మధ్యాహ్నం 3 గంటలకు వేలం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిజామాబాద్ - 1 డిపో కార్గో విభాగం ప్రయాణికుల సౌకర్యార్థం ఒక ముఖ్య నిర్ణయం తీసుకుంది. మరిచి పోయిన వస్తువుల వేలం రేట్లపై 50% శాతం తగ్గింపు ఇవ్వనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ మేరకు ఈనెల 18న నిజామాబాద్ బస్ స్టాండ్ ప్రాంగణం లోని కార్గో ఆఫీస్ వద్ద మద్యాహ్నం 3 గంటల వరకు వేలం కార్యక్రమం నిర్వహించనట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులు హార్వెస్టర్ ఆపరేటర్లతో ఎడపల్లి తహసీల్దార్ సమావేశం...






టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వరి కోతల నేపథ్యంలో ధాన్యం నాణ్యతను పెంచేందుకు రైతులకు,వరికోత మిషన్ యజమానులకు,డ్రైవర్లకు ఎడపల్లి తహసీల్దార్ దాత్తద్రి పలు సూచనలు చేశారు. తాము నిర్దేశించిన పద్ధతులు పాటిస్తే తాలు,మట్టి పెళ్ళలు,గడ్డి లేకుండా గ్రేడ్-1 నాణ్యత గల ధాన్యాన్ని పొందవచ్చని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్దిరామేశ్వర్, రైతులు, మిషన్ ఆపరేటర్లు పాల్గొన్నారు. రైతులు వరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిందని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే కోత మిషన్‌ను ఉపయోగించాలి. దీనివల్ల ధాన్యంలో తాలు శాతం గణనీయంగా తగ్గుతుంది. మిషన్ ఆపరేట్ చేస్తున్నప్పుడు బ్లోయర్‌ను తప్పనిసరిగా ఆన్ లో ఉంచాలి. ఇది ధాన్యం నుండి తాలు,గడ్డిని సమర్థవంతంగా వేరు చేయడంలో సహాయ పడుతుందని,వరి కోత మిషన్ యొక్క ఆర్‌పీఎం 19-20 కంటే ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. సరైన ఆర్‌పీఎం ఉంటేనే ధాన్యం వేరు చేయడం సరిగ్గా జరుగుతుందని తెలిపారు. డ్రైవర్లు కోత కొనసాగించే సమయంలో గేర్ స్నోట్‌ను ఏ2 నుంచి బి1లో పెట్టి మాత్రమే నడపాలని తహసీల్దార్ ఆదేశించారు. ఈ గేర్ సెట్టింగ్ ధాన్యం నాణ్యతకు కీలకం అని ఆయన పేర్కొన్నారు. ఈ నియమాలను రైతులు,హార్వెస్టర్ యజమానులు, డ్రైవర్లు అందరూ తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ నిబంధనలు పాటించడం ద్వారా రైతులకు గ్రేడ్-1 నాణ్యత గల ధాన్యం లభిస్తుందని,దీనివల్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సులభంగా విక్రయించుకోవచ్చని తహసీల్దార్ తెలిపారు ఈ నియమనిభనందనలు పాటించాలన్నారు.

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగహన అవసరమని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఐడిఓసి సమావేశ మందిరంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సిపిఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్) అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..., సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ప్రజా జీవితంలో అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణా పాయ స్థితి నుంచి బయట పడతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 30 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇవ్వడం (30:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు. కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు జిల్లాలో సిపిఆర్ పై ఈ నెల 13 నుంచి 17 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ విధానంపై గ్రామాల నుంచి పట్టణాల దాకా అందరిలోనూ అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. సిపిఆర్ ఎలా చేయాలన్న దానిపై మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ వెంకటేష్, వేణుగోపాల్ ప్రయోగపూర్వకంగా తెలియజేశారు. ఇందులో భాగంగా ఎంపిడిఓలు, హౌసింగ్ ఎఈలు, పంచాయతి సెక్రెటరీలతో సిపిఆర్ ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు. ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ రాజశ్రీ, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, డిప్యూటీ సీఈఓ సాయన్న,హౌసింగ్ ఏ.ఈలు,ఎంపీడీఓలు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మాక్లూర్ జెడ్ పి హెచ్ ఎస్ కు రూ.కోటి విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే బిగాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. కోటి విరాళం అంద జేశారు. ఈ మేరకు గురు వారం ఆయన తన సోదరుడు బిగాల మహేష్ తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి వచ్చి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి కోటి రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్ పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
17-10-2025


# మునిపల్లి గ్రామ అభివృద్ధికి రూ.2 కోట్ల 29 లక్షల నిధులు మంజూరు

**మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి**

**కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**బీసీ 42 శాతం రిజర్వేషన్‌కు బిజెపి, బిఆర్ఎస్ వ్యతిరేకం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం జక్రాన్‌పల్లి మండలంలోని ఆర్గుల్, మునిపల్లి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా తెలంగాణ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను గురువారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల 29 లక్షల నిధులను మంజూరు చేశామని తెలిపారు. మునిపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం మొక్కజొన్న కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు రూ.2400గా నిర్ణయించిందని, ఈ కేంద్రాల ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, సోలార్ ప్లాంట్లు, వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా శక్తి క్యాంటీన్ వంటి పథకాల ద్వారా మహిళలకు అండగా ఉంటోందని చెప్పారు. బీసీ 42 శాతం రిజర్వేషన్‌కు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు వ్యతిరేకంగా ఉన్నాయని, శాసనసభలో చట్టం చేసి గవర్నర్‌కు, కేంద్రానికి పంపిన బిల్లు బిజెపి, బిఆర్ఎస్ ఎంపీలు అడ్డుకుంటున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి కొనసాగించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల కలలు నిజమవుతున్నాయని చెప్పారు. మన నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మునిపల్లి గ్రామంలో మహిళా భవన్,లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐసిడిఎంఎస్ చైర్మన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, అర్గుల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ చిన్న సాయి రెడ్డి, యూత్ వినోద్, తహసీల్దార్ కిరణ్మయి, సంఘ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దంతాలను శుభ్రపరచుకోవడంలో నిర్లక్ష్యం వహించవద్దు

**ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ వినోద్ పవర్**

**రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో**

**ఉచిత దంత పరీక్షలు, అవగాహన**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దంతాలను శుభ్రపరచుకోవడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని, దంత పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ వినోద్ పవార్ సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమానికి ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ వినోద్ పవర్ ముఖ్యఅతిథిగా హాజరై దంత పరీక్ష, దంతాల సంరక్షణ పై తీసుకోవలసిన జాగ్రత్తల అవగాహన కల్పించారు. దంతాలను ఉదయం లేవగానే మృదువైన బ్రష్ తో మంచి టూత్ పేస్ట్ తోనే శుభ్రం చేసుకోవాలని, ఎక్కువసేపు దంతాలను తోముకోవద్దని, దంతాలను బ్రష్ తో శుభ్రపరుచుకునే విధానాన్ని ప్రయోగాత్మకంగా సూచించారు. దంతాల మధ్య ఎలాంటి పిన్నులు కానీ, కర్ర పుల్లలు కానీ పెట్టకూడదన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఉచితంగా టూత్ బ్రష్ లు, పేస్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ అధ్యక్షుడు పాకాల నరసింహారావు, క్లబ్ సెక్రటరీ గంజి రమేష్, రొటేరియన్ సృజన్ రెడ్డి, రొటేరియన్, గిరీష్, రొటేరియన్ సూర్య ప్రకాష్, రొటేరియన్ బ్రహ్మం, రొటేరియన్ రంజిత్ సింగ్ ఠాకూర్, ముక్క శ్రీనివాస్, సుధాకర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్.



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం లోని ఊట్ పల్లి మండల పరిషత్ ప్రాథమిక తెలుగు మీడియం పాఠశాలను సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరును పరిశీలించారు.విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యంశాలను చదివించారు.సబ్ కలెక్టర్ విద్యార్థుల,ఉపాధ్యాయుల హాజరు మరియు విద్యార్థుల సామర్థ్యాల పై సంతృప్తి వ్యక్తపరిచారు.పాఠశాల పరిశుభ్రతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎంబెల్లి శంకర్ ,వీరేష్ ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# 18న జరిగే బంద్‌ను జయప్రదం చేయండి

**సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్ కు మద్దతు తెలియజేస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో చర్చ జరిగి అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయన్నారు. కానీ ఈ బిల్లు గవర్నర్ పెండింగ్ లో ఉంచారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత హైకోర్టు స్టే విధించడం, సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పును అమలు చేయాలని చెప్పడం బాధాకరమన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచడంలో బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మోకాలడ్డుతున్నదని ఆరోపించారు. 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. పాలక పార్టీలు ద్వంద వైఖరిని విడనాడాలని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు న్యాయమైన డిమాండ్ అని, కుట్రలు చేసి రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవడం సరికాదన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18న ఇచ్చిన రాష్ట్ర బందు పిలుపుకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ మద్దతిస్తుందని, బంద్ లో పాల్గొంటామని తెలియజేశారు. బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుని జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న, బోధన్ డివిజన్ కార్యదర్శి డి. రాజేశ్వర్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్ జిల్లా నాయకులు కే. గంగాధర్, బి. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందినంచిన చిత్రాల ప్రమోద్ చిన్న



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఎంబిబిఎస్ లో సీటు సాధించిన బోధన్ పట్టణం అంబేద్కర్ కాలనీ చెందిన సాయి వర్ధన్ ను ప్రమోద్ సన్మానించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సాయి వర్ధన్ వైద్య విద్య నభ్యసించడానికి ఉచితంగా సీటు రావడం అభినందన నియమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్ కుమార్ చిన్న అన్నారు.వైద్య విద్య కు అవసరమైన ఖర్చులు సాయి వర్ధన్ కుటుంబం భరించే స్థితి లో లేదని దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్ బొగ్గుల ప్రభాకర్ స్థానికులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం శ్రమించి కష్టపడి విధేయతగా ఉన్నవారికి ప్రాధాన్యత

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించి, కష్టపడి విధేయతగా ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిజామాబాద్ అర్బన్, నగర కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల భాగంగా బ్లాక్ ఏ, బ్లాక్ బీ ముఖ్య కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే నిజామాబాద్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కోసం నిజామాబాదు అర్బన్ నియోజకవర్గ విస్తృత స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిజామాబాద్ పట్టణంలోని హరిత హెూటల్ లో నిర్వహించారు. ఏఐసిసి అబ్జర్వర్ రిజ్వాన్ అర్షద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, నిజామాబాద్ పట్టణ ఇంచార్జ్ ఎమ్మెల్సీ వెంకట్ బాల్మూర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, రవి బాబు హాజరయ్యారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘా అధ్యక్షులుతో డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాన్ని స్వీకరించారు. అధ్యక్ష పదవి కోరుకునే వారి ద్వారా దరఖాస్తులకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ... కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని 14 సంవత్సరాలుగా ఎలాంటి ప్రలోభాలకు బెదిరింపులకు భయపడకుండా ముందుకు నడిపించిన కేశ వేణుకు అభినందనలు తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమం, ఇది పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికి దేశవ్యాప్తంగా యువత, మహిళలు,అనగారిన వర్గాల గొంతుక వినిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజల కోసం పోరాడుతుంది అని చెప్పారు. ఏఐసిసి అబ్జర్వర్ రిజ్వాన్ ఆర్షద్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతం కులం, మతం సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందని ఆయన చెప్పారు. బిజెపి ప్రభుత్వంలో కులమతాలను రెచ్చగొడుతూ ఒక నాలుగు కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతుందన్నారు. ఆధాని అంబానీల చేతిలో ప్రభుత్వం నడిపించే రిమోట్ ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, పేద ప్రజలకు కావలసింది చేస్తుందన్నారు. పార్టీని అట్టడుగు స్థాయి నుంచి పునర్ నిర్మిస్తున్నాం అని ఆయన వివరించారు. పట్టణం, జిల్లాలోని ప్రతి నియోజకవర్గము తాలూకా, మునిసిపాలిటీ, మునిసిపల్ వార్డులను సందర్శించి, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో సంప్రదించి, కొత్త స్థానిక నాయకులను నియమిస్తారన్నారు. యువకులు, విద్యావంతులు, సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటాం మా పర్యటన తర్వాత, నియామకాలను ఖరారు చేయడానికి జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పించబడతాయన్నారు.రాజ్యాంగ విలువలు, రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కేశ వేణు, రామకృష్ణ, అంకిరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. లక్ష్య సాధనకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై, డబుల్ బెడ్రూంల పంపిణీ ప్రక్రియపై కలెక్టర్ గురువారం ఎంపీడీఓలు, హౌసింగ్ ఏ.ఈలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న ఆయా మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు పురోగతి సాధించడం లేదని నిలదీశారు. ప్రభుత్వం వెంటదివెంట బిల్లులను మంజూరు చేస్తూ, తగిన తోడ్పాటును అందిస్తోందని గుర్తు చేశారు. అలాంటప్పుడు ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించడానికి ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టేలా చూడాలని, ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న లబ్ధిదారులకు ఐ కే పీ, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు ఇప్పించాలన్నారు. బిల్లుల చెల్లింపులలో సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు లబ్ధిదారుల వివరాలు ఆధార్ కార్డు వివరాలతో సరిపోలి ఉన్నాయా అన్నది పరిశీలించుకోవాలని, ఎవైనా మార్పులు అవసరం ఉంటే ఆధార్ అప్డేషన్ చేయించాలని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. తాను ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు స్పష్టమైన పురోగతి కనిపించాలని అన్నారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి

**ఎస్సై పొదిలి వెంకన్న**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



పోలీస్ అమర వీరులు దినోత్సవం సందర్భంగా బోనకల్ పోలీస్ వారి సహకారంతో ఆశ్రయసేవా సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు 18వ తేదీ శనివారం,కటకం శ్రీనివాసరావు కాంప్లెక్స్ నందు ఎంపీడీఓ కార్యాలయం దగ్గర ఖమ్మం రోడ్ బోనకల్ నందు ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిభిరంను విజయవంతం చేయగలరని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కు ప్రతి 15రోజులకు ఒక సారి రక్త మార్పిడి చేయాల్సి వస్తుంది, అలా మార్పిడి చేయలేని పక్షంలో చిన్నారులు చనిపోయే ప్రమాదం ఉన్నది,కాబట్టి ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానం చేసి చిన్నారులకు జీవితాన్ని ప్రసాదించాలని,అన్ని గ్రామండలంలోనిమాల యువత రక్తదాన కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిల్పునిచ్చారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (17-10-2025)1_times of varha main (13-2).qxd 10/17/2025 6:06 AM Page 12



# టైమ్స్ ఆఫ్ వార్తకు భారీ స్పందన

**భువనగిరి పట్టణం.. కబ్జాల నగరం.. డబ్బు కొట్టు.. బిల్డింగ్ పర్మిషన్ పట్టు.. అనే శీర్షికకు స్పందన**

- **ముస్సిపల్ అనుమతులతో నిర్మించిన సెల్లార్ లు కేవలం పార్కింగ్ కోసమే వాడాలి?**
- **చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా అండర్ గ్రౌండ్ సెల్లార్ల ల నిర్మాణం చేపట్టితే కఠిన చర్యలు తప్పవు?**
- **అదనపు కలెక్టర్ మున్సిపాలిటీ చేపట్టిన అత్యవసర సమావేశం, అక్రమార్కులకు చేసిన హెచ్చరికలపై పట్టణ ప్రజల భారీ స్పందన**
- **యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అధినేత కలెక్టర్ భాస్కరరావు హెచ్చరిక**





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి ఖాజా భాయి
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిలో జిల్లా కలెక్టర్ స్థాయి, స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ భాస్కర రావు పట్టికలో వచ్చిన వార్తలపై ప్రజల సంక్షేమం కోరుతూ యుద్ధ ప్రాతిపదకన అక్రమ సెల్లార్ల నిర్మాణ దారులతో మున్సిపల్ సమావేశ మందిరంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. 1953లో ఏర్పడ్డ భువనగిరి మున్సిపల్ చరిత్రలో ప్ర ప్రథమంగా సమావేశం గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ నిబంధన మేరకు సంబంధిత అధికారులచే అనుమతులు పొంది అండర్ గ్రౌండ్ సెల్లార్లు నిర్మించిన వారు కేవలం పార్కింగ్ కోసమే వాడుకోవాలి తప్ప ఇతరేతర ప్రయోజనాలు పొందుతూ వాడుకుంటే కఠినమైన చర్యలు చేపట్టడం కాక అట్టి సెల్లార్లను సీజ్ చేయడం జరుగుతుందని తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు పొందకుండా, దొడ్డదారిన గృహ నిర్మాణాల అనుమతులతో కామర్షియల్ బిల్డింగులను నిర్మించి, చట్ట వ్యతిరేకంగా, చిల్లర నిర్మించుకున్న వారు వారం రోజులలో తొలగించుకోకపోతే, ప్రభుత్వ యంత్రాంగం నిర్దాక్ష నీయంగా తొలగించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు తీవ్రంగా హెచ్చరించారు. అంతేగాక గృహ నిర్మాణాల అనుమతులతో, నిబంధనలను ఉల్లంఘించి కమర్షియల్ భవనాలను నిర్మించినవారు, వారి భవనాల డాక్యుమెంట్లు, అనుమతుల పత్రాలను మున్సిపల్ కమిషనర్ కు అందజేయాలని తెలిపారు. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012 రూల్ 13 (6) ప్రకారం కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని భాస్కర్ రావు హెచ్చరించారు. 29 కోట్ల రూపాయలతో భువనగిరి ప్రధాన రోడ్డు వేల్పు కార్యక్రమాలు చేపట్టితే, ప్రైవేట్ వ్యక్తులు మున్సిపల్ రోడ్డు స్థలాలను ఆక్రమించుకోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ రోడ్లన్నీ కబ్జాల గురవుతుంటే అధికారులు ఎందుకు చర్యలు చేపట్టలేక పోతున్నారని ఆయన ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ రెగ్యులేషన్ ఆక్ట్ ప్రకారం మున్సిపల్ అధికారులు బిల్డింగ్ అనుమతుల కోసం వస్తున్న దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలని, నిబంధనలు మేరకు డాక్యుమెంట్లు లింకు డాక్యుమెంట్లు, రెవిన్యూ రికార్డు ప్రకారం డాక్యుమెంట్లలో పేర్కొనబడిన సర్వే నెంబర్లు ప్రభుత్వ ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ రిజిస్టర్ లో నమోదు ఉన్నాయా లేవా అన్న విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ భాస్కరరావు మున్సిపల్ అధికారులతో కోరారు. చట్టాన్ని ఉల్లంఘించి చేపట్టిన బిల్డింగ్ యోజన యజమానులపై కఠిన చర్యలు చేపట్టకపోతే భువనగిరి పట్టణం ఇప్పటికే ఆక్రమణల పాలయ్యాయని, సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టి మున్సిపల్ ఆస్తులను కాపాడాలని కోరారు. పట్టణ జగదేవ్ పూర్ చౌరస్తాలో జంక్షన్ రోడ్డు గాంధీ మించి నేషనల్ హైవే నిబంధనల మేరకు 12 ఫీట్ల టూ వే రోడ్లను నిర్మించే క్రమంలో, రోడ్డు పక్కన గతంలో అద్దెకిచ్చిన, మడిగేలు వారే ఉండాలని, ఇతరులు లీజుకు తీసుకొని వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, అంతేగాక వారి లీజు ను కూడా రద్దు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు తీవ్రంగా హెచ్చరించారు. అధికారులు సర్వే చేసి అటువంటి వారిని గుర్తించి వారి లీజును రద్దు చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో రాజకీయ ప్రమేయం ఉండకూడదని హితవు పలికారు. ఏ ఏ సెల్లర్ లలో ఏ మేరకు నీళ్లు చేరి ఉన్నాయి, మోటార్లతో ఇలా తొలగిస్తున్నారు, వాటి వివరాలను కూడా సేకరించాలని హెచ్చరించారు. ఎన్ని బిల్డింగ్ లకు ఆక్యూ పెన్సీ సర్టిఫికెట్లను ఎవరెవరు జారీ చేశారు వారి వివరాలను సేకరించాలని కోరారు. ఈ సమావేశాలు మున్సిపల్ కమిషనర్ జి రామలింగం, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మద్దతు మాటల్లో కాదు పోరాటంలో చూపించండి

- **బీసీల ఆత్మగౌరవంతో బీఆర్ఎస్ రాజకీయాలు**
- **మద్దతు కోసం బీసీ లోస్తే రాజకీయాలెందుకు..?**
- **బీసీ వచ్చి మద్దతు కోసం మీ గడప తట్టాలా...?**
- **బీసీలపై కాంగ్రెస్ కున్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు**
- **బీసీల కోసం బీ.ఆర్.ఎస్ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమా..?**
- **యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం**

వర్ధన్నపేట,అక్టోబర్16,టైమ్స్ఆఫ్ వార్త:



రాష్ట్రంలో బీసీల హక్కుల కోసం ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి పోరాటానికి సిద్ధమౌతున్న సమయంలో బీ.ఆర్.ఎస్. రాజకీయాలు చేయడం పట్ల బీసీల వ్యతిరేకిగా మారుతున్నారని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో బీసీల పక్షపాతిగా వారి హక్కులను రాజ్యాంగబద్ధంగా ఇచ్చేందకు రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కోసం పాటు పాడుతున్న క్రమంలో రిజర్వేషన్ల అంశంలో ఎప్పటికప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీ.ఆర్.ఎస్. పార్టీ అన్ని విధాలుగా రాజకీయాలకు అతీతంగా బీసీల రిజర్వేషన్లకు మద్దతివ్వాల్సిందిపోయి, చిత్తశుద్ధితో రిజర్వేషన్ల సాధనకు కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని గురించి తరచూ తప్పుడూ ప్రచారం చేస్తూ రాజకీయ లబ్దినే ఆశించడం, ఆ పార్టీకి రాజకీయ లబ్ది మాత్రమే ప్రధానం. ప్రజల మనోభావాలతో పని లేదని చెప్పకనే చెబుతున్నారని, ఇప్పటికైనా బీ.ఆర్.ఎస్ ఆసలు రంగును ప్రజలు గుర్తిస్తేనే ఎవరు బీసీల పక్షపాతి అనే విషయాన్ని గమనించగలుగుతారని యాకాంతం కోరారు. బుధవారం బీఆర్ఎస్ భవన్లో బీసీ జేఏసీ రాష్ట్ర బంద్కు మద్దతు కోరుతూ కలిసిన సంధర్భంగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బీసీలను తప్పుదారి పట్టించే విధంగా ఉన్నాయని యాకాంతం అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ మొదటి నుండి బీసీల రిజర్వేషన్ల అంశంపై అబద్దాలు చెబితే మీరు మాత్రం బీసీలకు చేసిన న్యాయం ఏంటో చెప్పాలని యాకాంతం అన్నారు . హైకోర్టులో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటీషన్లు దాఖల్కైనపుడు బీ.ఆర్.ఎస్ పార్టీ నిజంగా బీసీల పక్షాన నిలబడి పోరాటం చేసే అలోచనే ఉన్నట్లైతే పిటీషన్లో ఇంప్లీడ్ కావాలని యావత్తు బీసీ సమాజం కోరినా ఎందుకు అవ్వలేదో కేటీఆర్ బీసీ సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు. నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం చేస్తున్న ప్రతి పనిని విమర్శించడమే గాక తప్పులు వెతుకుతూ తప్పుడు ప్రచారం చేస్తున్న బీ.ఆర్.ఎస్, కేటీఆర్ లు రిజర్వేషన్లను బాహాటంగా అడ్డుకుంటున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఏనాడ్కైనా నిలదీసిందా అని ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్ పై బురద జల్లి రాజకీయ లబ్దిని పొందడమే లక్ష్యంగా సాగుతున్న బీఆర్ఎస్ రాజకీయాలను బీసీలు త్వరలోనే గుర్తిస్తారని అలా గుర్తించిన రోజున బీఆర్ఎస్ రాష్ట్రంలో నామరూపాలు లేకుండా పోతుందని యాకాంతం అన్నారు.

# వర్ధన్నపేట ఏరియా ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

**పూర్తిగా పాడైన పుచ్చుదంతాల తొలగింపు**

**దంత వైద్యులు భరత్ రెడ్డికి పలువురి ప్రశంసలు**

వర్ధన్నపేట,అక్టోబర్16,టైమ్స్ఆఫ్ వార్త:
వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రం ఏరియా హాస్పిటల్ లో దంత వైద్యులు డాక్టర్ భరత్ రెడ్డి అరుదైన శస్త్రచికిత్స చేసి పలువురి ప్రశంసలు పొందారు. గురువారం వర్ధన్నపేట పట్టణానికి చెందిన నిరుపేద యువతి (అంగవైకల్యురాలు) రజిత(30) కు దంత వైద్యులు భరత్ రెడ్డి అరుదైన శస్త్రచికిత్స చేసి తన పుచ్చు పళ్ళను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రజిత గత కొన్ని సంవత్సరాలుగా వీల్ చైర్ లోనే తన జీవనం సాగిస్తుంది. ఆమె దంతాలు పుచ్చిపోయి పూర్తిగా క్షీనించి తీవ్ర ఇబ్బంది పడుతుండగా, ఆమెకు పిట్స్, నరాల బలహీనత ఉండడం వలన దంత వైద్యులు డా.అపర్ణ, జనరల్ పీజిషియన్ డా.హరీష్ సలహా మేరకు బిపి, రక్త, మూత్ర తదితర వైద్యపరీక్షల అనంతరం పగిలిన దంతాలని తొలగించామని తెలిపారు. అనంతరం బాధిత యువతి రజిత మాట్లాడుతూ... పుచ్చుపళ్ళ తీవ్రమైన నొప్పి నుండి విముక్తి కలిగినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ డా. భరత్ రెడ్డి, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు, పలువురు నాయకులు డా.భరత్ రెడ్డినీ, వైద్య బృందాన్ని ప్రశంసించారు.



# శంకర్‌పల్లి లో 20-25 పోషన్ మహా కార్యక్రమం

**గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవగాహన సదస్సు**

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



శంకర్‌పల్లి మండల మున్సిపల్ పరిధిలో పోషణ మహా కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం (సీమంతం), చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల ప్రాజెక్ట్ పరిధిలోని శంకర్పల్లి మండలం నిర్వహించింది.ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో సురేందర్, మున్సిపల్ కమిషనర్ యోగేష్ గౌడ్, సీడీపీవో హబషా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు తగిన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించవచ్చు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు యశస్విని, జ్యోతితో పాటు ఇతర అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడు సంతోష్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం...

వర్ధన్నపేట,అక్టోబర్16,టైమ్స్ఆఫ్ వార్త:



వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన మల్యాల సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం (2001-2002) పదవ తరగతి స్నేహితులంతా కలిసి, తన దశదిన కర్మకు హాజరై, రూ.30,000 వేల రూపాయలను మృతుడు సంతోష్ కూతుర్ల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్షుడ్ డిపాజిట్ చేసి, బాండ్ పేపర్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారు సంతోష్ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుల మహేందర్, కీర్తి రాందాస్, గుంటి అనిల్ కుమార్, ఇలబోయిన రమేష్, తూళ్ళ తిరుపతి, రాసూరి దేవన్న, దాడి రాజు, దుగ్యాల భీమ్ శంకర్, సుల్తాన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జోక్యం చేసుకోలేం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్ల అంశంపై బిఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై జోక్యం చేసుకోలేమని రాష్ట్ర హైకోర్టు స్పష్టం చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఇసి రివిజన్ చే స్తోందని, ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్ర స్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్ల చోరీ జరిగిందంటూ అభ్యర్థి మాగంటి సునీత, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లంచ్ మోషన్ పిటిషన్ల దాఖలు చేశారు. ఈ పిటిషన్లను గురువారం హైకోర్టు విచారించింది. బిఆర్ఎస్ తరఫున న్యాయవాది శేషాద్రినాయుడు వాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్‌లో సంబంధం లేని 12 వేల మంది బయటి వ్యక్తులకు ఓట్లు ఉన్నాయని కోర్టుకు తెలిపారు. ఒకే ఇంట్లో 43 మంది ఓటర్లు నమోదు అయ్యారని, బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పించినా చర్యలు తీసుకోవడం లేదని వాదించారు. ఇసి తరపున లాయర్ వాదనలు వినిపిస్తూ సుప్రీం కోర్టులో బిహార్ ఎలక్షన్లపై విచారణ నడుస్తోందని, నామినేషన్ల చివరి తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని కోర్టుకు తెలిపారు. బిఆర్ఎస్ రిప్రజెంటేషన్లపై ఎన్నికల అధికారిని ఆదేశించామని, నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని కోర్టుకు తెలిపారు. కొత్తగా నమోదైన ఓటర్ల సంఖ్య 8 వేలు అయితే బిఆర్ఎస్ వాళ్లు 12 వేలు అని చెబుతున్నారని, 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకున్నారని వాదన వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం ఇప్పటికే ఎలక్టోరల్స్‌ని ఇసి రివిజన్ చేస్తోందని ఈ సమయంలో బోగస్ ఓట్లపై ఇసికి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది.

# ఏసీబీకి చిక్కిన అగ్నిమాపక అధికారి

**రూ.8000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఫైర్ ఆఫీసర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నల్లగొండ అగ్నిమాపక అధికారి కార్యాలయంలో దీపావళికి ముందే బాంబులు పేల్చారు. జిల్లా అగ్ని మాపక అధికారి కార్యాలయంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ గా పనిచేస్తున్న వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి నల్లగొండ పట్టణంలో కాకర్స్ తాత్కాలిక దుకాణం ఏర్పాటు కోసం యజమాని వద్దనుండి ఎల్ ఓ సి కోసం 10,000 డిమాండ్ చేశాడు. యజమానికి రూ.8000 కు ఒప్పందం చేసుకున్నాడు. రూ.8000 ఆ అధికారి ఎన్జీ కళాశాలలో యజమాని వద్ద నుండి తీసుకొని టూ వీలర్ కవర్లో పెట్టుకుంటుండగా గురువారం ఏసీబీ అధికారులకు రెడ్ అండ్ గా పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర మాట్లాడుతూ.. అధికారిని అదుపులోకి తీసుకొని కార్యాలయంలో రికార్డులు పరిశీలించామని తెలిపారు. దానితోపాటు అధికారి ఇంట్లో సోదాలు నిర్వహించి శుక్రవారం నాంపల్లి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

# ఫేక్ లింక్‌ల గ్యాంగ్ అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ఆన్‌లైన్ వేదికల్లో ఫేక్ లింకులు పంపి, ఫోన్‌పే, గూగుల్‌పే వంటి డిజిటల్ చెల్లింపు యాప్‌ల ద్వారా ప్రజల బ్యాంకు ఖాతాల నుండి అక్రమంగా డబ్బులు దొంగలించి మోసగించారని ఆర్థిక లావాదేవీలు మోసాలకు పాల్పడిన ఫేక్ లింకుల గ్యాంగ్ ను అరెస్టు చేసినట్లు వనపర్తి సిఐ కృష్ణయ్య తెలిపారు. ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు గోపాలపేట పోలీసులు కేసు నమోదు చేసి, వనపర్తి జిల్లా సైబర్ క్రైమ్, గోపాల్పేట్ పోలీసులు సంయుక్తంగా సాంకేతిక ఆధారాల సాయంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశామని వనపర్తి సిఐ కృష్ణయ్య సమావేశంలో వెల్లడించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066